ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -274 | పేజీలు - 8 వెల - 03/- | సోమవారం 19 జనవరి 2026

## రౌడీయిజం, అరాచకాలను
# ఉపేక్షించబోం..!

**ఎన్టీఆర్ 30వ వర్ధంతి సభలో నివాళులర్పించిన సీఎం చంద్రబాబు**

- ఎన్టీఆర్ సంక్షేమ బాటలోనే కూటమి ప్రభుత్వం పయనిస్తోందని వెల్లడి
- ఏపీ రాజధాని అమరావతే అని ఉద్ఘాటన
- గత ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు, 'క్రెడిట్ చోరీ' ఆరోపణల ఖండన
- 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం
- రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాలను ఉపేక్షించబోమని హెచ్చరిక



మంగళగిరి**జనవరి 18 రిపబ్లిక్ న్యూస్.**
ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే రాజధాని అవుతుందా? మరి ఆయన (జగన్) ఎక్కువగా బెంగళూరులో ఉండేవారు, అటువంటప్పుడు దాన్నే రాజధానిగా ప్రకటించాల్సింది అంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాజధాని విషయంలో గత పాలకులు సృష్టించిన గందరగోళానికి ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 30వ వర్ధంతి సందర్భంగా మిగతా 2లో...

## మహా జంగిల్‌రాజ్‌ను
# అంతం చేస్తాం

- కేంద్ర పథకాలను టీఎంసీ సర్కారు అడ్డుకుంటోంది
- ఓట్ల కోసం అక్రమ వసలదారులకు మద్దతు
- బెంగాల్ ర్యాలీలో మోదీ

**సింగూరు/కలియాబోర్, జనవరి 18:**
తృణమూల్ కాంగ్రెస్ పాలనలోని 'మహా జంగిల్ రాజ్'కు వీడ్కోలు పలకడానికి పశ్చిమ బెంగాల్ సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్డీయే బిహార్‌లో 'జంగిల్ రాజ్'ను అంతం చేసిందని గుర్తుచేశారు. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా సింగూర్‌లో, అస్సాం రాష్ట్రం కలియాబోర్‌లో ఆదివారం నిర్వహించిన ర్యాలీల్లో మోదీ ప్రసంగించారు. "ఇండియా గేట్ ముందు సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ప్రతిష్ఠించింది బీజేపీ ప్రభుత్వమే. మొదటిసారిగా ఆజాద్ హింద్ ఫౌజ్ సేవలకు ఎర్రకోట వద్ద గౌరవం లభించింది. అండమాన్ నికోబార్ దీవుల్లోని ఒక ద్వీపానికి నేతాజీ పేరు పెట్టాం.మిగతా 2లో...



# అదరం-బెదరం

- ట్రంప్ బెదిరింపులపై ఈయూ దేశాల మండిపాటు
- సంబంధాలు దెబ్బతింటాయని హెచ్చరిక

హైదరాబాద్**జనవరి 18 రిపబ్లిక్ న్యూస్.**
గ్రీన్‌లాండ్‌తో ముడిపడిన సుంకాల విషయంలో అమెరికా, దాని యూరోపియన్ భాగస్వాముల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. దీంతో పశ్చిమ దేశాల మధ్య ఐక్యత విషయంలో అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ వివాదం చైనా, రష్యా దేశాలకు ఉపకరించవచ్చునని యూరోపియన్ యూనియన్ విదేశాంగ విధానాల అధిపతి కాజా కల్లాస్ హెచ్చరించారు.మిగతా 2లో...



## దావోస్ కు చంద్రబాబు బృందం పయనం...



- పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన
- నాలుగు రోజుల పర్యటనలో 36 కార్యక్రమాల్లో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- ఐబీఎం, గూగుల్ క్లౌడ్, టాటా సన్స్ సహా పలు దిగ్గజాలతో భేటీ
- ప్రపంచ వేదికపై ఏపీని ప్రమోట్ చేసేందుకు ప్రత్యేకంగా 'ఏపీ లాంజ్' ఏర్పాటు

మంగళగిరి**జనవరి 18 రిపబ్లిక్ న్యూస్.**
ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్విట్జర్లాండ్‌లోని దావోస్ పర్యటనకు బయల్దేరారు. ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) 2026 వార్షిక సదస్సులో పాల్గొనేందుకు ఆయన ఉన్నతస్థాయి బృందంతో కలిసి ఆదివారం రాత్రి విజయవాడ నుంచి



## ఆస్తుల సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు

- నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో
- ఓ పత్రికలో అడ్డగోలు రాతలంటూ: భట్టి విక్రమార్క
- కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదన్న డిప్యూటీ సీఎం
- ప్రభుత్వ వనరులు ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని వెల్లడి

హైదరాబాద్**జనవరి 18 రిపబ్లిక్ న్యూస్.**
కట్టుకథలు, పిట్ట కథలు అల్లి ప్రజలను మభ్య పెట్టేలా కథనాలు ప్రచురిస్తే భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఓ పత్రికపై మండిపడ్డారు. నైనీ బొగ్గు గనుల టెండర్ల వ్యవహారంలో తనపై మిగతా 2లో...

# ఫిబ్రవరి 15లోపే..

**మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్**


- రిజర్వేషన్లకు ఆమోదం116 మున్సిపాల్టీలు,
- 7 కార్పొరేషన్లలో ఎన్నికలు
- బాసర టు భద్రాద్రి టెంపుల్ సర్క్యూట్‌పై క్యాబినెట్ సబ్‌కమిటీ
- మెట్రోరైల్ రెండోదశ భూసేకరణ కోసం రూ.2,787 కోట్లు
- మహాత్మాగాంధీ యూనివర్సిటీలో లా, ఫార్మసీ కళాశాలల ఏర్పాటు
- మేడారంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలువివరాలు వెల్లడించిన మంత్రులు



హైదరాబాద్**జనవరి 18 రిపబ్లిక్ న్యూస్.**
రాష్ట్రంలోని 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లకు సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. దీనికి సంబంధించి బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ప్రకారం ఖరారైన రిజర్వేషన్లకు ఆమోదం తెలిపింది. ఫిబ్రవరి 15న శివరాత్రి, 16న రంజాన్, ఆ తర్వాత విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున, వెంటనే ఎన్నికలు పూర్తిచేయాలని భావించింది. మొత్తం 2,996 వార్డులు, డివిజన్లలో ఎన్నికలు నిర్వహిస్తారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా హైదరాబాద్‌కు వెలుపల మేడారంలోని సమ్మక్క-సారలమ్మల సన్నిధిలో ఆదివారం రాత్రి రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది.మిగతా 2లో...

## ఏపీ సమాచార కమిషన్‌కు కొత్త సారథులు...

- చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు
- ఆర్టీఐ కమిషన్‌కు ఐదుగురు కమిషనర్ల ఎంపిక
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్
- ముఖ్యమంత్రి సిఫార్సులకు గవర్నర్ ఆమోదం
- నూతన కమిషనర్లు మూడేళ్లు లేదా 65 ఏళ్ల వయసు వరకు పదవిలో కొనసాగింపు



## ప్రైవేట్ స్కూల్ ఫీజుల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు

- రెండేళ్లకు ఒకసారి 8 శాతం ఫీజు పెంపునకు ప్రతిపాదన
- ప్రభుత్వ నిర్ణయంపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అభ్యంతరం
- త్వరలో కేబినెట్ ముందుకు ఫీజుల నియంత్రణ బిల్లు

హైదరాబాద్**జనవరి 18 రిపబ్లిక్ న్యూస్.**
తెలంగాణలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సామాన్య తల్లిదండ్రులపై భారం తగ్గించే లక్ష్యంతో రెండేళ్లకు ఒకసారి కేవలం 8 శాతం మాత్రమే ట్యూషన్ ఫీజు పెంచుకునేలా విధివిధానాలు ఖరారు చేసింది. ఈ మేరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడానికి కసరత్తు చేస్తోంది.ఈ అంశంపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుల మేరకు విద్యా కమిషన్మిగతా 2లో...

## మీడియా పంచాయితీలోకి ప్రభుత్వాన్ని లాగొద్దు

**ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**బీజేపీతో రాజ్యాంగానికి ప్రమాదం**

- చరిత్ర పునరావృతం.. 2034 వరకూ ఇందిరమ్మ రాజ్యం
- భవిష్యత్ కార్యాచరణతో ప్రణాళికాబద్ధంగా ముందుకు
- మంత్రులపై అభియోగాలొస్తే నన్ను వివరణ అడగండి
- సింగరేణి కోల్‌మైన్ టెండర్లలో అణాపైసా అవినీతి లేదు
- ఏప్రిల్ తర్వాత రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు
- మున్సిపల్ ఎన్నికల్లో 70శాతంపైగా సీట్లివ్వండి
- పాలేరు నియోజకవర్గంలో
- పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



# ఫిబ్రవరి 15లోపే..

(మొదటి పేజీ తరువాయి)

ఆ వివరాలను మంత్రులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దనసరి అనసూయ సీతక్క విలేకరులకు వెల్లడించారు. రాష్ట్ర 27వ మంత్రివర్గ సమావేశం సమ్మక్క, సారలమ్మ నివాసమైన పుణ్యక్షేత్రంగా భావించే మేడారంలో జరగడం చాలా సంతోషంగా ఉందని మంత్రులు చెప్పారు.రాష్ట్రంలోని 14 ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల కార్యాలయాల నిర్మాణాలకు ప్రభుత్వ భూముల కేటాయింపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2027 జులై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు ఉన్నాయనీ, ఆ నదీ పరీవాహక ప్రాంతంలోని పురాతన దేవాలయాలన్నింటినీ కలిపి బాసర టు భద్రాద్రి వరకు టెంపుల్ సర్క్యూట్‌గా ఏర్పాటు చేసి, ఎకో టూరిజం, పురాతన ఆలయాల అభివృద్ధిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేవాదాయ, రెవెన్యూ, అటవీ,పర్యాటక, పురాతత్వశాఖల సంయుక్తాధ్వర్యంలో ఈ కమిటీ ఇచ్చే నివేదిక, ప్రణాళికలపై మార్చి 31 లోపు నిర్ణయాలు తీసుకుంటారు. హైదరాబాద్ మెట్రోరైల్ ఫేజ్-1లో ఎల్ అండ్ టీ నుంచి సంస్థను టేకోవర్ చేసే అంశంపై చర్చించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించారు.మెట్రోరైల్ ఫేజ్-2(ఏ) లోని నాలుగు కారిడార్లు, ఫేజ్-2(బీ)లోని మూడు కారిడార్ల నిర్మాణం కోసం భూ సేకరణ ప్రతిపాదనల అమలుకు రూ.2,787 కోట్ల నిధుల కేటాయింపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పనుల్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలని నిర్ణయించారు. నల్గొండ జిల్లా మహాత్మాగాంధీ యూనివర్సిటీలో లా, ఫార్మసీ కళాశాలల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. లా కళాశాలలో 24 పోస్టులు, ఫార్మసీ కళాశాలలో 28 పోస్టుల భర్తీకి అనుమతి లభించింది. ఇవన్నీ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులని మంత్రులు తెలిపారు. హైదరాబాద్‌లోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో రిజిస్ట్రార్ పోస్టుకు ఆమోదం లభించింది. అలాగే హైదరాబాద్‌లోని ఐ ట్రిబుల్ సీ నుంచి శిల్పా లేఅవుట్ వరకు 9 కి.మీ., రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు శాశ్వతంగా పరిష్కారమవుతాయని ఈ సందర్భంగా మంత్రులు చెప్పారు.ములుగు జిల్లాలో పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం రూ.143 కోట్ల మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రామప్ప చెరువు నుంచి నీటిని లిఫ్ట్ చేసి, ములుగు జిల్లాలోని ఐదు గ్రామాలు, 30 చెరువులు, కుంటలను నింపుతారు. దీనివల్ల 7,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు లభిస్తుంది. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమ్మక్క, సారలమ్మ పునరుద్ధరణ దేవాలయాన్ని ప్రారంభిస్తారని మంత్రులు తెలిపారు. ఇక్కడి రాతినిర్మాణాలు మరో వెయ్యేండ్ల వరకు చెక్కుచెదరకుండా కట్టారని ప్రశంసించారు. అలాగే దేవాలయ ప్రాంతాన్ని మంరింత అభివృద్ధి చేసేందుకు మరో 21 ఎకరాల భూ సేకరణ కూడా చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.రామప్ప నుంచి లక్నవరం మీదుగా జంపన్న వాగులో నిరంతరం గోదావరి నీటిని పారించేలా అవసరమైన చెక్‌డ్యాంల నిర్మాణాలకు ఆమోదం లభించింది. దీనివల్ల జంపన్న వాగులో 365 రోజులు నీళ్లు ఉంటాయని మంత్రులు తెలిపారు. ఆర్ అండ్ బీ ఆధ్వర్యంలో హ్యామ్ రోడ్స్‌కు సంబంధించి రూ.11,334 కోట్ల అంచనాతో 6వేల కి.మీ., పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి రూ.6 వేల కోట్లతో 9వేల కి.మీ., రోడ్ల నిర్మాణం చేపడుతున్నామనీ, వచ్చే రెండేండ్ల తర్వాత రాష్ట్రంలో మట్టిరోడ్లు కనిపించవని తెలిపారు. హైదరాబాద్‌లోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో ఎకో టౌన్ డెవలప్‌మెంట్‌కు టీజీఐఐసీకి 494 ఎకరాల భూమి కేటాయింపునకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# మీడియా పంచాయితీలోకి ప్రభుత్వాన్ని లాగొద్దు

ఖమ్మం **జనవరి 18 రిపబ్లిక్ న్యూస్.**

ఎన్టీఆర్-వైఎస్సార్ స్ఫూర్తితో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ రూ.2 కిలో బియ్యానికి కొనసాగింపుగా.. సన్నబియ్యాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయానికి ఉచిత కరెంట్ ఇచ్చిన వైఎస్సార్ స్ఫూర్తితో పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ తర్వాత రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఈసారి పట్టణ పేదలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. చరిత్ర పునరావృతం అవుతుందని, 2034 వరకూ ఇందిరమ్మ రాజ్యమే ఉంటుందని అన్నారు.మీడియా గొడవల్లోకి ప్రభుత్వాన్ని లాగొద్దన్నారు. మంత్రులపై అభియోగాలొస్తే తనను వివరణ అడగాలని విజ్ఞప్తి చేశారు. గత ముఖ్యమంత్రిలా ఏకపాత్రాభినయం ఉండదని, మంత్రుల సమన్వయంతో తమ ప్రభుత్వం ఉమ్మడిగా ముందుకు సాగుతోందని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు ఆదివారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఏదులాపురం మున్సిపాల్టీ పరిధిలోని మద్దులపల్లి మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

**బీఆర్ఎస్ దిమ్మెలు కూల్చినప్పుడే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి**

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు నందమూరి తారకరామారావు అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. గత ప్రభుత్వంలో రేషన్‌కార్డు రావాలంటే ఉన్న వాళ్లలో ఎవరైనా చనిపోవాల్సి ఉండేదని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షలాది రేషన్‌కార్డులు జారీ చేశామని తెలిపారు. ప్రతి పేదవానికీ రేషన్‌కార్డు ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ దిమ్మెలు కూల్చినప్పుడే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అని తెలిపారు. వ్యవసాయానికి ఉచిత కరెంట్ ఫైల్‌పై మొదటి సంతకం చేసిన మహనీయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని, రూ.1300 కోట్ల రుణమాఫీ, రైతులపై కేసులను ఎత్తివేశారని తెలిపారు.

వారి స్ఫూర్తితో రాష్ట్రంలోని 52 లక్షల మంది పేదల ఇండ్లకు 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్ అందిస్తున్నామని తెలిపారు. 2004 నుంచి 2014 వరకు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించామన్నారు. గత ప్రభుత్వ పదేండ్లకాలంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు ఒక్కరికైనా వచ్చిందా అని ప్రశ్నించారు. గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించి ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. ఎన్టీఆర్-వైఎస్ఆర్‌ను ఆదర్శరంగా తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.

# రౌడీయిజం, అరాచకాలను ఉపేక్షించబోం..!

(మొదటి పేజీ తరువాయి)

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

**ఏపీ రాజధాని అమరావతే**

రాజధానిపై ఐదేళ్లుగా నెలకొన్న అనిశ్చితికి తెరపడిందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ఐదేళ్లుగా మన రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో బతికాం. మూడు రాజధానులంటూ గందరగోళం సృష్టించారు. కానీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. మూడు రాజధానుల నినాదం ఎక్కడైతే బలంగా వినిపించారో, అక్కడి ప్రజలు కూడా ఎన్డీయే అభ్యర్థులనే గెలిపించారు. ఇకపై ఎలాంటి అనుమానాలకు తావులేదు. ఎవరైనా ఏపీ రాజధాని ఏది అని అడిగితే, మనమంతా గర్వంగా, కాలర్ ఎగరేసి 'అమరావతి' అని చెప్పుకుందాం. ఇది మనందరి రాజధాని, ప్రజా రాజధాని, దేవతల రాజధాని" అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

**యుగపురుషుడికి నివాళి**

ఎన్టీఆర్ తెలుగు జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఏకైక నాయకుడని చంద్రబాబు కొనియాడారు. "ఎన్టీఆర్ మనకు భౌతికంగా దూరమై 30 ఏళ్లు గడిచినా, ఆయన స్ఫూర్తి మనతోనే ఉంది. ఒకప్పుడు మదరాసీలుగా పిలవబడిన తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆయన ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తుకు తీసుకెళ్లారు. పార్టీ స్థాపించిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన యుగపురుషుడు ఆయన. విద్యావంతులను, మేధావులను రాజకీయాల్లోకి ఆహ్వానించి సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు" అని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు.

**ఎన్టీఆర్ బాటలోనే సంక్షేమం**

ఎన్టీఆర్ ప్రారంభించిన సంక్షేమ పథకాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తి అని చంద్రబాబు తెలిపారు. "ఆనాడు ఆయన రూ.2కే కిలో బియ్యం ఇచ్చి దేశంలో ఆహార భద్రతకు నాంది పలికారు. నేడు మేము అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. ఆయన రూ.35తో ప్రారంభించిన పింఛనును ఇప్పుడు రూ.4 వేలకు పెంచి గౌరవంగా అందిస్తున్నాం. ఆయన చూపిన బాటలోనే పేదలకు పక్కా ఇళ్లు నిర్మిస్తున్నాం. ఇటీవల 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించాం, ఉగాది నాటికి మరో 5 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం" అని వివరించారు.

**భూ హక్కులకు తిరుగులేని భరోసా**

ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. నాడు ఎన్టీఆర్ భూ రికార్డుల్లో పారదర్శకత కోసం మునసబు, కరణం వ్యవస్థను రద్దు చేస్తే, గత పాలకులు కొత్త అధికారులను సృష్టించి ప్రజల ఆస్తులు కొట్టేయాలని చూశారు. వారి కుట్రలను భగ్నం చేశాం. రాజముద్రతో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నాం. రీ-సర్వేను పక్కాగా పూర్తిచేసి, బ్లాక్ చైన్, క్యూఆర్ కోడ్ టెక్నాలజీతో భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయకుండా పటిష్టమైన భద్రత కల్పిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు.

**అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యం**

రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే తమ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. "దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. నిన్ననే కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. ఇదీ తెలుగువారి సత్తా. కానీ కొందరు దీన్ని కూడా 'క్రెడిట్ చోరీ' అని విమర్శిస్తున్నారు. భోగాపురం విమానాశ్రయం కోసం మేము 2,500 ఎకరాలు సేకరిస్తే, గత ప్రభుత్వం ఐదేళ్లు దాన్ని పక్కన పడేసింది. అమరావతిని స్మశానం అన్నారు. వారి క్రెడిట్ అంతా ఇసుక, మద్యం, మైనింగ్, డ్రగ్స్, గంజాయి మాత్రమే" అని ఆయన విమర్శించారు.

**జలయజ్ఞానికి పునరంకితం**

ఎన్టీఆర్ స్ఫూర్తితోనే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "ఎన్టీఆర్ హయాంలో తెలుగుగంగ, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు పునాది పడింది. మేము అదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని జలకళతో నింపుతాం. ఈ ఏడాదిలోనే వెలుగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను పూర్తి చేసి చూపిస్తాం. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. శ్రీకాకుళంలోని వంశధార నుంచి నెల్లూరులోని పెన్నా వరకు నదులను అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు నీళ్లిస్తాం" అని ప్రకటించారు.

**శాంతిభద్రతలపై ఉక్కుపాదం**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చంద్రబాబు హెచ్చరించారు. "రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను టీడీపీ అంతం చేసింది. ఇప్పుడు కొంతమంది పొలిటికల్ రౌడీలు తయారయ్యారు. ముఖ్యంగా పల్నాడులో గిల్లికజ్జాలు పెట్టుకుని రెచ్చగొడుతున్నారు. ఇలాంటివి మా దగ్గర నడవవు. నా దగ్గర తోక తిప్పలేరు. రాజకీయ ముసుగులో అరాచకాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడితే పట్టుకొచ్చి బట్టలూడదీస్తాం. పల్నాడును ప్రక్షాళన చేసి శాంతియుత ప్రాంతంగా మారుస్తాం" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

**కార్యకర్తలే బలం.. కేంద్రంతో సమన్వయం**

కోటి మంది కార్యకర్తలున్న టీడీపీకి దేశంలో ఏ పార్టీకి లేనంత బలముందని చంద్రబాబు అన్నారు. "కష్టకాలంలో జై టీడీపీ, జై సీబీఎన్ అని నినదించిన కార్యకర్తలకు నా జీవితాంతం రుణపడి ఉంటాను. వారిని గౌరవంగా చూసుకునే బాధ్యత నాది" అని భరోసా ఇచ్చారు. జాతీయ రాజకీయాల్లో టీడీపీ ఎప్పుడూ కీలక పాత్ర పోషించిందని, ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, తాము కూడా కేంద్రానికి అదే స్థాయిలో సహకరిస్తామని తెలిపారు. "దేశం బాగుండాలి, రాష్ట్రం ముందుండాలి, తెలుగుజాతి అన్నింటా ముందుండాలన్నదే నా ఆకాంక్ష" అని తన ప్రసంగాన్ని ముగించారు.

# ప్రైవేట్ స్కూల్ ఫీజుల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

'తెలంగాణ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు-2025"ను సిద్ధం చేసింది. పురపాలక ఎన్నికల తర్వాత జరిగే కేబినెట్ సమావేశంలో ఈ బిల్లును ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. నిబంధనల ప్రకారం, 8 శాతం కంటే ఎక్కువ ఫీజు పెంచాలనుకుంటే, ప్రభుత్వం ఏర్పాటు చేసే రాష్ట్రస్థాయి కమిషన్ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి.అయితే, ప్రభుత్వ ప్రతిపాదనను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఏటా ద్రవ్యోల్బణం 5-6 శాతం పెరుగుతోందని, టీచర్ల జీతాలు, భవనాల అద్దెలు ఏటా పెరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో రెండేళ్లకు ఒకసారి 8 శాతం పెంపు ఏమాత్రం గిట్టుబాటు కాదని స్పష్టం చేస్తున్నాయి. ఉన్నత విద్యా సంస్థల మాదిరిగా పాఠశాలల్లో యాజమాన్య కోటా వంటి అదనపు ఆదాయ మార్గాలు ఉండవని వారు గుర్తు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల్లో ఉన్నట్లుగా ఏటా ఫీజులు పెంచుకునే అవకాశం కల్పించాలని యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంపై చర్చించేందుకు త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘంతో ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు భేటీ కానున్నారు. అటు తల్లిదండ్రులకు ఉపశమనం, ఇటు విద్యాసంస్థల మనుగడ మధ్య ప్రభుత్వం ఎలాంటి మధ్యేమార్గం కనుగొంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# దావోస్ కు చంద్రబాబు బృందం పయనం...

(మొదటి పేజీ తరువాయి)

పయనమయ్యారు. ఢిల్లీ నుంచి ఈ రాత్రి 1.45 గంటలకు దావోస్ కు పయనమవుతారు. ఈ పర్యటనలో సీఎం వెంట మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, పలువురు సీనియర్ అధికారులు ఉన్నారు.

జనవరి 19 నుంచి 22 వరకు నాలుగు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో చంద్రబాబు అత్యంత బిజీగా గడపనున్నారు. మొత్తం 36 కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. ఇందులో భాగంగా 16 మంది పారిశ్రామిక దిగ్గజాలతో వన్-టు-వన్ సమావేశాలు, 9 రౌండ్‌టేబుల్ సమావేశాలు, 3 దేశాల ప్రతినిధులతో ప్రభుత్వ స్థాయి భేటీలు జరగనున్నాయి. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, తయారీ, ఐటీ, ఫార్మా రంగాల్లో ఉన్న అవకాశాలను ప్రపంచానికి వివరించి, పెట్టుబడులను ఆకర్షించడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం.ఈ పర్యటనలో భాగంగా చంద్రబాబు.. ఐబీఎం సీఈఓ అరవింద్ కృష్ణ, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, ఎన్విడియా వైస్ ప్రెసిడెంట్ కలిస్టా రెడ్‌మండ్, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్ వంటి వ్యాపార ప్రముఖులతో సమావేశమవుతారు. అలాగే యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రితోనూ భేటీ కానున్నారు.

ప్రపంచ వేదికపై రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకు దావోస్‌లో వరుసగా రెండో ఏడాది కూడా 'ఏపీ లాంజ్' పేరుతో ప్రత్యేక పెవిలియన్‌ను ఏర్పాటు చేశారు. దావోస్‌కు వెళ్లే ముందు జ్యూరిచ్‌లో 20 దేశాల నుంచి వచ్చే ప్రవాస తెలుగువారితో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ పర్యటన ఖర్చులను ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఏపీఈడీబీ) భరిస్తోంది. జనవరి 23న సీఎం బృందం తిరిగి హైదరాబాద్ చేరుకుంటుంది.

# అదరం- బెదరం

## ట్రంప్ బెదిరింపులపై ఈయూ దేశాల మండిపాటు

గ్రీన్‌లాండ్‌తో ముడిపడిన సుంకాల విషయంలో అమెరికా, దాని యూరోపియన్ భాగస్వాముల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. దీంతో పశ్చిమ దేశాల మధ్య ఐక్యత విషయంలో అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ వివాదం చైనా, రష్యా దేశాలకు ఉపకరించవచ్చునని యూరోపియన్ యూనియన్ విదేశాంగ విధానాల అధిపతి కాజా కల్లాస్ హెచ్చరించారు. గ్రీన్‌లాండ్‌తో ముడిపడి ఉన్న పలు యూరోపియన్ దేశాలపై సుంకాలు విధిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన అగ్రరాజ్యం మిత్రదేశాల మధ్య విభేదాలకు కారణమైంది.వాషింగ్టన్ : గ్రీన్‌లాండ్ భద్రత నిజంగా ప్రమాదంలో ఉంటే సమస్యను వాణిజ్య చర్చల ద్వారా కాకుండా నాటోలోనే పరిష్కరించుకోవాలని కల్లాస్ సూచించారు. ట్రంప్ విధించే సుంకాలు అట్లాంటిక్ రెండు వైపులా ప్రభావం చూపుతాయని చెప్పారు. అవి యూరప్, అమెరికాడరెండింటినీ పేదలుగా మారుస్తాయని, ఉమ్మడి శ్రేయస్సును దెబ్బతీస్తాయని తెలిపారు. అంతేకాక ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న యుద్ధానికి ముగింపు పలకాలన్న లక్ష్యం నుంచి దూరమవుతామని అన్నారు. కాగా గ్రీన్‌లాండ్‌పై సుంకాలు విధిస్తామంటూ ట్రంప్ చేసిన హెచ్చరికలు ఆమోదయోగ్యం కావని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ అభిప్రాయ పడ్డారు. 'భయపెట్టడం, బెదిరించడం వంటి చర్యలు మమ్మల్ని ప్రభావితం చేయలేవు. అది ఉక్రెయిన్‌లో కానీడగ్రీన్‌లాండ్‌లో కానీడప్రపంచంలో ఎక్కడైనా కానీ మేము అలాంటి పరిస్థితిని ఎదుర్కొంటాం.సుంకాల బెదిరింపులు ఎంతమాత్రం ఆమోద యోగ్యం కావు. ఈ విషయంలో యూరోపియన్లు ఐక్యంగా, సమన్వయంతో స్పందిస్తారు' అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎనిమిది యూరోపియన్ దేశాలకు చెందిన వస్తువులపై ఫిబ్రవరి 1వ తేదీ నుంచి కొత్తగా సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ చేసిన ప్రకటనపై ఈయూ దేశాలు మండిపడుతున్నాయి. ట్రంప్ ప్రకటన ప్రకారం బ్రిటన్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, ఫిన్లాండ్, నెదర్లాండ్స్, నార్వే దేశాలు సుంకాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ సుంకాలు అట్లాంటిక్ సముద్ర ప్రాంతాల సంబంధాలను దెబ్బతీస్తాయని యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డర్ లెయాన్ హెచ్చరించారు. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధానికి వ్యతిరేకంగా ఐక్యంగా వ్యవహరించాల్సిన సమయంలో ఇలాంటి వాణిజ్య ప్రతీకార చర్యలకు పాల్పడడం సంబంధాలకు మరింత విఘాతం కలిగిస్తుందని యూరోపియన్ అధికారులు తెలిపారు.

# ఏపీ సమాచార కమిషన్‌కు కొత్త సారథులు...

## చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు

మంగళగిరి**జనవరి 18 రిపబ్లిక్ న్యూస్.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్‌టీఐ) కమిషన్‌కు ప్రభుత్వం కొత్త సారథులను నియమించింది. ప్రధాన సమాచార కమిషనర్‌గా (సీఐసీ) ప్రముఖ న్యాయవాది వజ్జా శ్రీనివాసరావును ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు.

శ్రీనివాసరావుతో పాటు మరో నలుగురిని సమాచార కమిషనర్లుగా నియమించారు. వీరిలో వి. శరత్ చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న (అనంతపురం), ఒంటేరు రవిబాబు (కడప), పరవాడ సింహాచలం నాయుడు (విశాఖపట్నం) ఉన్నారు. నియమితులైన వారంతా న్యాయవాద వృత్తికి చెందిన వారు కావడం గమనార్హం. ఈ కొత్త కమిషనర్లు మూడేళ్ల పాటు లేదా వారికి 65 ఏళ్లు వచ్చే వరకు (ఏది ముందైతే అది) పదవిలో కొనసాగుతారు.ముఖ్యమంత్రి అధ్యక్షతన, మంత్రులతో కూడిన సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సులకు గవర్నర్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఈ నియామకాలను ఖరారు చేస్తూ గెజిట్ విడుదల చేసింది. ప్రస్తుతం కమిషన్‌లో ముగ్గురు సభ్యులు ఉండగా, తాజా నియామకంతో కమిషన్ బలం గణనీయంగా పెరిగింది. ఈ నియామకాలతో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అవుతుందని, ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత మరింత పెరుగుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# ఆస్తుల సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు గుప్పిస్తూ ఓ పత్రికలో వచ్చిన కథనంపై భట్టి స్పందించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులను, వనరులను ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని ఆయన చెప్పారు. "నైనీ బొగ్గు బ్లాక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు సూచించాం. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థే తప్ప మంత్రి కాదు. గనులు ఉన్న ప్రాంతం క్లిష్టమైనది కావడంతో ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఇలాంటి నిబంధనలు ఉన్నాయి. సింగరేణి ప్రజల ఆస్తి.. బొగ్గు గనులు ప్రజల ఆత్మగౌరవం. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతాను. మీడియా సంస్థల మధ్య ఉన్న విషయాల్లోకి ప్రజాప్రతినిధులను లాగొద్దు.వ్యక్తిత్వాన్ని హననం చేసే కథనాలు రాసే అధికారం ఎవరికీ లేదు. ఆ మీడియా కథనంలో నా పేరును అనవసరంగా తీసుకువచ్చారు. ఆ పత్రికలో వచ్చిన కథనం వెనుక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తా. వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై ఉన్న కోపాన్ని ఆయన సన్నిహితుడినైన నాపై చూపిస్తున్నారు. నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు కట్టుకథలు రాశారు. ఈ కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు" అని భట్టి విక్రమార్క అన్నారు.

# మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మీరు ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నప్పుడే బెంగాలీ భాషకు శాస్త్రీయ హోదా దక్కింది. బీజేపీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వల్లే దుర్గా పూజకు యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా లభించింది. ఒక్క మోదీకి మాత్రమే బెంగాల్‌పై ఇంత ప్రేమ ఉంది' అని ఆయన పేర్కొన్నారు. బెంగాల్‌కు చెందిన రాజారామ్మోహన్ రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, స్వామి వివేకానంద వంటి మహనీయులను జాతీయ స్థాయిలో గౌరవించింది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కేంద్ర పథకాలను బెంగాల్ ప్రజలకు అందకుండా టీఎంసీ ప్రభుత్వం అడ్డుకుంటోందని మోదీ ఆరోపించారు. బెంగాల్ పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని తొలగించాలో, వద్దో చెప్పాలని ప్రజలను మోదీ కోరారు. రాజకీయ ప్రయోజనాలు, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం టీఎంసీ ప్రభుత్వం చొరుబాటుదారులకు మద్దతు ఇస్తూ దేశ భద్రతను ప్రమాదంలోని నెడుతోందని మోదీ ఆరోపించారు. నకిలీ పత్రాలతో బెంగాల్‌లో నివాసం ఉంటున్న అక్రమ వలసదారులను తరిమికొడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో రూ.830 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులతో పాటు ఢిల్లీ, వారాణసీ, చెన్నైలను కోల్‌కతాను అనుసంధానం చేసే మూడు అమృత్ భారత్ రైళ్లను ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. అస్సాంలోని కలియాబోర్‌లో మోదీ ప్రసంగిస్తూ అస్సాంలోకి పెద్దఎత్తున వచ్చిన చొరుబాటుదారులకు గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి భూములను అప్పగించిందని మండిపడ్డారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వారికి దశాబ్దాల తరబడి రాష్ట్రంలో ఆశ్రయం ఇచ్చిందని ఆరోపించారు. 'చొరుబాటుదారులు జనాభా సమతుల్యతను దెబ్బతీస్తున్నారు. సంస్కృతిపై దాడి చేస్తున్నారు. యువత ఉద్యోగాలను లాక్కుంటున్నారు. ఇది అస్సాంతో పాటు దేశ భద్రతకు తీవ్రముప్పుగా పరిణమించింది' అని మోదీ పేర్కొన్నారు. చొరుబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా బీజేపీ ప్రభుత్వం అస్సాం సంస్కృతిని కాపాడుతోందన్నారు. నాగావ్ జిల్లాలో రూ.6,957 కోట్లతో చేపట్టనున్న కాజీరంగా ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేశారు.

రిపబ్లిక్

సోమవారం 19 జనవరి 2026

# భూగర్భ జలాల పెంపే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**

**రూ.27 కోట్లతో పనులకు శ్రీకారం**

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,**

**శ్రీ సత్యసాయి ప్రతినిధి, జనవరి 18,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన పల్లె-మననీరు ద్వారా జిల్లాలో భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలను అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం పెడబల్లి గ్రామంలో ఆదివారం డ్వామా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'మన పల్లెమన నీరు' కార్యక్రమాలను శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతు నరేష్ నాయక్ పొలంలో ఫార్మ్ పాండ్ పనులకు భూమి పూజ నిర్వహించి, నీటి సంరక్షణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో వారు పాల్గొని ప్రసంగించారు.



### 20 వేల ఫార్మ్ పాండ్లు నిర్మించడమే లక్ష్యం

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, వర్షపు నీటిని భూమిలోకి ఇంకింప చేసి భూగర్భ జల మట్టాన్ని పెంచడమే 'మన పల్లెమన నీరు' కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. జిల్లాలో ఫార్మ్ పాండ్లు, ఫీడర్ చానల్స్, ఖండిత కందకాలు, బౌండరీ ట్రెంచెస్ వంటి పనులు చేపట్టడం ద్వారా నీటి సంరక్షణ చర్యలు బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న 47 భూగర్భ జల ఫిజియోమీటర్ల ద్వారా పరిశీలించగా, 32 మండలాల్లో 28 మండలాల్లో భూగర్భ జల మట్టం తగ్గినట్లు గుర్తించినట్లు తెలిపారు. భూగర్భ జల మట్టం తగ్గితే వ్యవసాయం, త్రాగునీరు, పశువుల అవసరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు.నీటి ప్రతి బొట్టు అమూల్యమని ప్రజలకు అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కలెక్టర్ అన్నారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో 3,200 పనులు మంజూరు చేయగా, అవసరమైతే మరిన్ని పనులు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. చెరువుల్లో మట్టిని గట్టుమీద వేయడమే కాకుండా, చెరువుచెరువు మధ్యలో ఉన్న ఫీడర్, డిస్ట్రిబ్యూషన్ కాలువల పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. చెరువులు లేని ప్రాంతాల్లో ఫార్మ్ పాండ్లు తవ్వుకోవాలని సూచించారు. రాబోయే 100 రోజుల్లో కనీసం 20 వేల ఫార్మ్ పాండ్లు నిర్మించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, ఇప్పటికే 7 వేల ఫార్మ్ పాండ్లు పూర్తయ్యాయని, మిగిలినవి మే నెలలో వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే జూన్ 2 నుంచి అక్టోబర్ 2 వరకు జిల్లాలో కోటి మొక్కలు నాటే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నీటి సంరక్షణ చర్యలు, ఇంకుడు గుంతలు, ఫార్మ్ పాండ్లు, బౌండరీ ట్రెంచెస్, పర్కులేషన్ ట్యాంకుల నిర్మాణంలో పెడబల్లి గ్రామం మిగిలిన గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

### 193 చెరువులు నింపేందుకు చర్యలు వేగవంతం

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... 'మన పల్లెమన నీరు' కార్యక్రమం ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలో రూ.27 కోట్ల వ్యయంతో 729 పనులు మంజూరు అయ్యాయని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో భూగర్భ జలాల మట్టం పెంచేందుకు 'మన పల్లెమన నీరు' పనులు విరివిగా చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. రాయలసీమను రత్నాల సీమగా మార్చేందుకు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హంద్రీనీవా ప్రాజెక్టును రూపకల్పన చేశారని గుర్తు చేశారు. హంద్రీనీవా ద్వారా నియోజకవర్గంలోని 193 చెరువులు నింపేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు తగినంత నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటోందని, వ్యవసాయం, గృహ నిర్మాణం, రైతులకు చేయూత వంటి అంశాల్లో సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే డ్రిప్ ఇరిగేషన్ వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని గర్వంగా తెలిపారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణానికి సాగునీరు అందించే డ్రిప్ విధానం రైతులకు అధిక దిగుబడికి దోహదపడుతుందని అన్నారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుంటోందని చెప్పారు. అలాగే సూర్యఘర్ పథకం ద్వారా రాయితీతో సోలార్ విద్యుత్ వినియోగించుకుని గ్రామాల్లో ప్రతి ఇంటిపై అవసరాన్ని బట్టి 1 నుంచి 3 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, పుట్టపర్తి క్లస్టర్ ఏపీడీ రమేష్ బాబు, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఉపాధి హామీ, సచివాలయ సిబ్బంది, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, స్థానిక నాయకులు, ఉపాధి శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రుల ఆరాధ్యుడు ఎన్టీఆర్ కి ఘన నివాళి

**ముక్కా రూపానందరెడ్డి.**

**ఓబులవారిపల్లి జనవరి 18 రిపబ్లిక్ న్యూస్.**
ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమం ఓబులవారిపల్లె మండలంలోని ముక్కావారి పల్లి గ్రామం ముక్కా రూపానంద రెడ్డి స్వగృహంలో అయన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది, ఆదివారం ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి, మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు అరవ శ్రీధర్,స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం రూపాననంద రెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మన మాజీ ముఖ్యమంత్రి రామారావు అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా పలు ప్రజారంజకమైన పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడని కిలో రెండు రూపాయల బియ్యం పథకం, సంపూర్ణ మద్య నిషేధం వంటి పథకాలను ప్రవేశపెట్టి పేదల ఆరాధ్యుడిగా నిలిచాడని ఆయన అన్నారు, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ మాట్లాడుతూ సినీరంగంలో ఆంధ్రుల అభిమాన నటుడిగా ఎనలేని ఖ్యాతిని గడించి రాజకీయ రంగంలో ప్రవేశించి అనతి కాలంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి రాజకీయమంటే తెలియని మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం రాజకీయన్ని దిశ నిర్దేశం చేసిన గొప్ప నాయకుడని,ప్రజారాంజికమైన పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో నిలిచిపోయిన మహోన్నతుడు మన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకాలను మనం నెమరు వేసుకుంటున్నామని అన్నారు, అనంతరం పుల్లంపేట మండలం రెడ్డిపల్లి





చెరువు కట్టమీద ఉన్న స్వర్గీయ రామారావు విగ్రహానికి,అలాగే రైల్వే కోడూరు పట్టణంలోని ఆయన విగ్రహానికి, రాఘవ రాజాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ని ఆయన చిత్రపటానికి రూపానంద రెడ్డి మరియు ఎమ్మెల్యే పూలమాలల వేసి నివాళులర్పించారు వారితోపాటు పలువురు ఎంపీటీసీలు సర్పంచులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయనకు నివాళులర్పించారు

**బొమ్మ వరంలో ఎన్టీఆర్ కి ఘన నివాళి**

ఓబులవారిపల్లె మండలం బొమ్మరం గ్రామంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మల రాజు సుబ్బరాజు మరియు సామాజిక కార్యకర్త రైతు పక్షపాతి వేమన సుబ్రహ్మణ్యం నాయుడు పూలమాలలు వేసి ఘనంగా ఆత్మీయ నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా తుమ్మల రాజు మాట్లాడుతూ మహానటుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు భారతదేశంలో పుట్టి ఆంధ్రుడిగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడని ఈ సందర్భంగా ఆయన 30 వర్ధంతిని మనం ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు అనంతరం సామాజిక కార్యకర్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సుబ్రహ్మణ్యం నాయుడు



మాట్లాడుతూ ఎక్కడో కృష్ణాజిల్లా మారుమూల ప్రాంతం నిమ్మకూరు గ్రామంలో 1923లో జన్మించి సినీ రంగంలో ప్రవేశించి అనతి కాలంలోనే సినీ వినీలా ఆకాశంలో వెలిగిన ధ్రువతారని,రాజకీయ రంగ ప్రవేశం చేసి పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ప్రజారంజ కమైన పేదల పథకాలు ప్రవేశపెట్టి కిలో రెండు రూపాయల బియ్యం, సంపూర్ణ మద్య నిషేధం, ప్రపంచంలో వితంతు పింఛన్లు వంటి పథకాలతో ప్రజల హృదయాలలో నిలిచిపోయిన మహనీయుడు మన రామారావు అని ఈ సందర్భంగా ఆయన 30 వ వర్ధంతి జరుపుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్యాటరీల దొంగతనాలపై పోలీసుల ఉక్కుపాదం

**కర్నూలులో ఇద్దరు యువకుల అరెస్ట్**

**11 బ్యాటరీలు స్వాధీనం**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 18)**
కర్నూలు నగరంలో గత నెల రోజులుగా జరుగుతున్న బ్యాటరీల దొంగతనాలకు కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు చెక్ పెట్టారు. వివిధ ప్రాంతాల్లో పార్కింగ్ చేసి ఉంచిన వాహనాల నుంచి బ్యాటరీలను దొంగతనం చేస్తున్న ఇద్దరు యువకులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 11 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు.
కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతోష్ నగర్, ఉద్యోగ నగర్, వీకర్ సెక్షన్ కాలనీ, ఎన్టీఆర్ బిల్డింగ్స్ ప్రాంతాల్లో ఆటోలు, ట్రాక్టర్లు, జేసీబీలు, బోర్‌వెల్ వాహనాలు, ఇన్వర్టర్లకు అమర్చిన బ్యాటరీలు



వరుసగా చోరీకి గురయ్యాయి. ఈ ఘటనలపై బాధితుల ఫిర్యాదులతో మూడు కేసులు నమోదు అయ్యాయి.
కేసుల దర్యాప్తులో భాగంగా పోలీసులు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా, కర్నూలు పట్టణం చెంచు నగర్కు చెందిన సుధాకర్ (19), మహేంద్ర (19) లు ఈ దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించారు. వారి కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు ఈరోజు గుత్తి పెట్రోల్ బంకు వద్ద ఇద్దరినీ అరెస్ట్ చేశారు. విచారణలో నిందితులు మొత్తం 11 బ్యాటరీలను దొంగతనం చేసినట్లు ఒప్పుకుని, వాటిని అమ్మకానికి తమ ఇంటి వెనుక ఉన్న షెడ్‌లో దాచి ఉంచినట్లు తెలిపారు. వారి సమక్షంలో పోలీసులు బ్యాటరీలను సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న బ్యాటరీల విలువ సుమారు రూ. 1.50 లక్షలుగా అంచనా వేయబడింది.
ఈ సందర్భంగా కర్నూలు నాలుగో పట్టణ సీఐ విక్రమ్ సింహ మాట్లాడుతూ, నగరంలో బ్యాటరీల దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకున్నామని తెలిపారు. దొంగిలించిన బ్యాటరీలను సంబంధిత ఫిర్యాదుదారులకు అందజేస్తామని, నిందితులను రిమాండ్‌కు తరలించనున్నట్లు చెప్పారు.

## సోమాజుల పల్లె గ్రామంలోదళిత మహిళను అవమానించిన సుంకులమ్మ గుడి పూజారి

**దళితులు అంటే అంత చిన్న చూపా**



**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 18, (రిపబ్లిక్ న్యూస్)**
దళిత మహిళను సుంకులమ్మవారిని దర్శించుకోవడానికి గుడిలోకి రావద్దంటూ అవమానించిన సోమాజులపల్లె సుంకులమ్మ గుడి పూజారి బలిజ జనార్దన్ ను అతని కుమారుడు బలిజ వంశీ ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలి. అని ఆదివారం రోజున ఎమ్మార్పీఎస్ ఓర్వకల్లు మండల అధ్యక్షులు బొగ్గుల మహేంద్ర బాబు మాదిగ
కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం సోమయాజుల పల్లె గ్రామంలో దళిత మహిళ సోదరి గొందిపల్లె మాలతి ని సుంకులమ్మవారిని దర్శించుకోవడానికి గుడిలోకి రావొద్దు అంటూ మీరు ఎస్సీలు మీకు గుడిలోకి ప్రవేశం లేదంటూ అవమానించిన సోమయాజుల పల్లె సుంకులమ్మ గుడి పూజారి బలిజ జనార్దన్ ను అతని కుమారుడు బలిజ వంశీ ల పై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి లేదంటే జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం మండలంలో దళితులకు ఇలాంటి అవమానాలు జరగకుండా చూడాలని ఓర్వకల్లు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బొగ్గుల మహేంద్ర బాబు మాదిగ డిమాండ్ చేశారు

## కల్లూరు కబడ్డీ విజేత పంచలింగాల ఏబీఎం కోడుమూరు ఉస్మానియా సాయి కల్లూరు జట్లు వరుస విజేతలు





**కల్లూరు ప్రతినిధి, జనవరి 18, (రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం నాడు శ్రీ శ్రీ అవధూత రామిరెడ్డి తాత 33వ ఆరాధన మహోత్సవ జాతర సందర్భంగా కర్నూల్ ఉమ్మడి జిల్లా కబడ్డీ విజేత ఈ టోర్నమెంట్లో 40 టీములు పాల్గొనగా నాకౌట్ పద్ధతిన రెండు రోజులు ముచ్చటగా జరిగాయి న్యాయ నిర్ణయితలుగా కొండే పోగు చిన్న సుంకన్న నాగన్న అశోక్ రాజేష్ రాము వ్యాయామ ఉపాధ్యాయులు నిరంతర కృషితో టోర్నమెంట్ విజయపథంలోకి సాగింది కల్లూరు యువత అంజి శివప్రసాద్ కిట్టు రవి భాస్కర్ మొదటి బహుమతి 15000 రెండో బహుమతి 12000 మూడో బహుమతి 8000 నాలుగవ బహుమతి 5000 ఐదవ బహుమతి 4000 ఆరో బహుమతి 2000 దాతలు ఇవ్వగా ఆదివారం రోజున ఘనంగా మూశాయి

## వీరశైవ సమాజ జిల్లా అధ్యక్షుడు రాజుకు గుత్తి కోట సంరక్షణ సమితి 2026 క్యాలెండర్ అందజేత



**గుత్తి జనవరి 18( రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురంలో వీరశైవ సమాజం జిల్లా అధ్యక్షులు రాజు కి గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు 2026 క్యాలెండర్ను ఆదివారం అందజేశారు. రాబోయే గుత్తి కోట ఉత్సవాల్లో వీరశైవులు పాల్గొని సంస్కృతి, సామాజిక సేవలను ప్రదర్శించాలని వీరశైవ నాయకులు, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీరశైవ సమాజం సెక్రటరీ సతీష్, ప్రచార కార్యదర్శి గుత్తి కోట విజయభాస్కర్, వీరశైవ నాయకులు ప్రియదర్శిని బాబు, గుత్తి వీరేష్, అనంతపురం రాజశేఖర్, సీనియర్ పాత్రికేయులు చలపతి తదితరులు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలు

**గుత్తి జనవరి 18 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని పశు వైద్య అధికారి డాక్టర్ పి భారతి మాట్లాడుతూ19/01/2026 తారీకు నుండి 31/01/2026 వ తారీకు వరకు గుత్తి, పెద్దవడుగూరు మరియు పామిడి మండలాల్లోని ఆయా గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ సిబ్బంది షెడ్యూల్ ప్రకారము పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా గొర్రెలు, మేకలు, దూడలు మరియు పాడి పశువులకు నట్టల నివారణ మందులు త్రాగించడం, పశువులకు టీకా మందులు వేయటం , అనారోగ్యంగా ఉన్న పశువులకు వైద్యం చేయటం జరుగుతుంది. అలాగే పశువులకు, గొర్రెలు, మేకలకు పశు బీమా చేయటం జరుగుతుంది. పశు వులకు భీమా చేయించుకున్నట్లయితే వారి పశువులు ప్రమాదవశాత్తు కానీ లేదా అనారోగ్యం వల్ల కానీ మరణించినట్లయితే, వారికి పూర్తి నష్టపరిహారం చెల్లించడం జరుగుతుంది. పశు బీమా పథకం ప్రీమియం లో 85% రాయితీ ఉంటుంది. 15,000/- విలువ చేయు పశువుకు ప్రీమియం మొత్తం 960/- కాగా, అందులో రైతు కేవలం 149/- రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. 30,000/- రూపాయలు విలువ చేయు పశువులకు ప్రీమియం 1920/- రూపాయలు కాగా, రైతు కేవలం 298/- రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. ఇంకా ఈ పథకంలో లక్ష రూపాయల విలువ చేసే పశువులకు కూడా ఇన్సూరెన్స్ చేసే అవకాశం ఉంది. 6000/- విలువచేసే గొర్రెలు మరియు మేకలకు ప్రీమియం ఒక సంవత్సరానికి 180/- రూపాయలు కాగా, రైతు కేవలం 27/- రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. ప్రీమియం రెండు సంవత్సరాలకు 270/- రూపాయలు కాగా రైతు కేవలం 40/- రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. అలాగే ప్రీమియం మూడు సంవత్సరాలకు 375/- రూపాయలు కాగా, రైతు కేవలము 56/- రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. పశువుకు చెవిపోగు వేయించి బీమా లో నమోదు చేయించుకొనవలెను.చెవిపోగు పోయినచో పశుసంవర్ధక శాఖ సిబ్బందికి తెలిపిన ఎడల మరొకటి వేసి బీమాలో నమోదు చేయుదురు. బీమా చేయించిన పశువులు ఏ కారణం చేత అయినా మృతి చెందినట్లయితే, వెంటనే సంబంధిత పశువైద్యాధికారికి తెలియచేయవలెను.పశువైద్యాధికారి పోస్టుమార్టం నిర్వహించి రిపోర్టును ఇన్సూరెన్స్ కంపెనీ వారికి పంపడం జరుగుతుంది.డబ్బులు నేరుగా పశువు యజమాని బ్యాంక్ ఖాతాలోకి( డి బి టి ) జమ చేయడం జరుగుతుంది. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలెను.

# ఘనంగా శ్రీ యోగివేమన జయంతి



**గుత్తి జనవరి 18( రిపబ్లిక్ న్యూస్ )** గుత్తి: గుత్తి పట్టణంలో తాడపత్రి రోడ్డు శ్రీ సాయి జూనియర్ కళాశాల నందు ఆదివారం యోగివేమన జయంతిని పెద్ద ఎత్తున ఉత్సవ రూపంలో జరపడం జరిగినది. దేవి రెడ్డి చిదంబరం రెడ్డి, మాట్లాడుతూ ఆనాడు వేమన సాహిత్యం పైన పద్యరూపంలో అనేక విషయాలను సమాజానికి తెలియలాని పద్యములు పాడి వినిపించారు, మిగతా నాయకులందరూ కూడా యోగి వేమన గారి యొక్క శతకాలను చరిత్రను భావితరాలకు అందించాలని ప్రభుత్వమే పుస్తక రూపంలో ఉన్నటువంటి ఈ సాహిత్యాన్ని ప్రజల్లేకి తీసుకెళ్ళి మంచి సమాజాన్ని నిర్మించుకోవాలని, భావితరాలు ఇలాంటి స్ఫూర్తిదాయకాన్ని తీసుకొని మరింత మెరుగు జీవితం పొందాలని ఆకాంక్షించారు, వేమన జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని ఈ సందర్భంగా కోరడమైనది భవిష్యత్తులో గుత్తి నందు వేమన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కుల వర్గ భేదము లేకుండా మతాలకు రాజకీయాలకు అతీతంగా గుత్తిలో ఒక ఉత్సవము లాగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నాయకులందరూ అభిప్రాయ వ్యక్తం చేశారు, వేమన సాహిత్యం గురించి తెలియజేస్తూ నాడు పరిపాలన చేసినటువంటి ఆంగ్లేయులలో సిపి బ్రౌన్ ఆంగ్ల భాషలోకి తర్జుమా చేసి బ్రిటన్ లైబ్రరీ నందు వేమన సాహిత్యాన్ని భద్రపరచినట్లుగా కూడా తెలియజేసిరి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా పేరుపేరునా శుభాభినందనలు తో ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు లాయర్ జయరాం రెడ్డి, పూర్వపు గౌరవాధ్యక్షులు చీమల డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, పూర్వపు గౌరవ సలహాదారులు తెగదొడ్డి తిమ్మారెడ్డి, రాయలసీమ జోన్ ఇన్చార్జ్ కిసాన్ మోర్చా, గౌరవ సలహాదారులు పామిరెడ్డి వెంకటరామిరెడ్డి నాయకులు లాయర్ జనార్దన్ రెడ్డి, కందుల సత్యనారాయణ రెడ్డి, దేవిరెడ్డి చిత్తం రెడ్డి, కొత్తచెరువు సూర్యనారాయణ రెడ్డి, కందుల హేమలత, లాయర్ పరమేశ్వర్ రెడ్డి, లెక్చరర్ కాలేజీ ప్రిన్సిపాల్ కాంత రెడ్డి,ఎంబీఏ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రసన్నకుమార్,కళాకారులను చైతన్యపరిచే మొడియం విరూపాక్ష రెడ్డి,పార్టీల్ మోహన్ రెడ్డి, లాయర్ రామ్మోహన్ రెడ్డి, గౌతమపూరి ఆశ్రమ ప్రెసిడెంట్ గుత్తి ఆర్ఎస్ శేఖర్ రెడ్డి, చిన్నారు అస్మిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## హింద్ ది చాదర్ శ్రీ గురుదేవ్ బహదర్ సాహెబ్ జి 350 వ షాహిది శాంతిది సమగం ప్రచారం

**అందోల్ మండల్ 18జనవరి రిపబ్లిక్ న్యూస్**




జోగిపేట, సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం జోగిపేట 20వ వార్డులో సిక్కుల యొక్క తొమ్మిదవ గురువు శ్రీ గురుతేగ్ బహదూర్ సాహెబ్ జి 350వ షాహిది శాంతి సమాగం ప్రచారం గురించి తెలంగాణ సిక్ సికిలిగర్ అసోసియేషన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలాని ఆనంద్ సింగ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా లో ఉన్నటువంటి సిక్కుల సమాజం ఊరూరా తిరిగి మండలాల వారీగా సిక్కు సోదరులకు హేంద్ -ది -చాదర్ శ్రీ గురుతేగ్ బహదూర్ సాహెబ్ జి 24,25-01-2026వ తేదీ జరగాబోయే హేజుర్ సాహిబ్ నాందేడ్ లో నిర్వహిస్తున్నత్వంటి కార్యక్రమం గురించి జాగృతి చేస్తూ అందరికి పంప్లెట్, గురుతేగ్ బహదూర్ మహారాజ్ సిల్వర్ సింబల్, ఫోటో ఇస్తూ మహారాష్ట్ర చేసుకుంటూ తెలంగాణ లో రాష్ట్రమంతా తిరుగుకుతూ జోగిపేట కు వచ్చి సిక్కు సోదరులతో కలసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సిక్కుల సంఘం కమిటీ జగన్ సింగ్, గ్యాన్ సింగ్ ( పోట్ల సింగ్ ), వీరు ఈ జిల్లాకు సంబంధించిన సిక్కు సోదర గురించి తెగ సింగ్ ను పిలిపించి, సంగారెడ్డి సికిలిగర్ సంఘం అధ్యక్షులు దరియావ్ సింగ్, ఉపాధ్యక్షులు హరిజిత్ సింగ్, కమిటీ సభ్యులు బల్మత్ సింగ్, పవన్ సింగ్ లకు మహారాష్ట్రలో సర్దార్ జిలా అతి పెద్ద పవిత్రమైన సచ్ ఖండ్ శ్రీ హజూర్ సాహెబ్ గురుద్వారా లో కార్యక్రమంలో అందరూ హాజరు కాగలరని కోరుకున్నారు.

## చిరస్మరణీయుడు ఎన్టీఆర్



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 18 రిపబ్లిక్ న్యూస్** రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగువాడి ఖ్యాతిని నేల నాలుగు చెరగుల వ్యాపింప చేసిన ఘనత దివంగత ఎన్టీఆర్కు దక్కుతుందన్నారు రాష్ట్ర రాజకీయాలలో విప్లవాత్మక మార్పులు తెచ్చి పేదవాడి గుండె చప్పుడుగా మారారని వారు అన్నారు. ఫోటో స్టూడియో ధర్మ రాయల్, సోషియల్ మీడియా కళ్యాణ్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 18 రిపబ్లిక్ న్యూస్ :** గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు... మండలంలోని పంచాయతీ కేంద్రం పెద్ద కొండా మరికి చెందిన శ్రీనివాసులు (38) కూలి పనులు చేసుకుంటూ జీవించేవాడు గత ఒకటిన్నర సంవత్సరం క్రితం కుటుంబ కలహాలతో భార్య వేరొక చోటకి వెళ్లిపోయింది అప్పటినుంచి కుమార్తె,మతిస్థిమితం లేని కుమారుడిని చూసుకుంటూ శ్రీనివాసులు ఉండేవాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలి కిందకి పడిపోయాడు. గుర్తించిన కుటుంబీకులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే మార్గమధ్యంలోనే శ్రీనివాసులు మరణించాడు.



**మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పెద్దిరెడ్డి**

ఈ విషయం తెలిసిన వెంటనే పుంగనూరు శాసన సభ్యులు,మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,చౌడేపల్లి మండలాధ్యక్షులు నాగభూషణరెడ్డి తో మాట్లాడి మృతుడి దహనసంస్కార నిమిత్తం ఆర్థిక సహాయం అందివ్వడంజరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జంగాలపల్లి అగ్గిదేవర వెంకట్రమణ, సీనియర్ నాయకురాలు రుక్మిణమ్మ, ఓదులపేట సురేందర్ రెడ్డి, కాగతి సర్పంచ్ షంషీర్ బాషా,నాయకులు ఓబులేశు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొండి బకాయిదారులపై కఠిన చర్యలు

**ఆస్తిపన్ను వసూళ్లకు మూడు ప్రత్యేక బృందాలు కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశాలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 18)**

కర్నూలు నగరంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆస్తిపన్ను మొండి బకాయిదారులపై ఇకపై ఎలాంటి సడలింపులు ఉండవని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఇచ్చిన గడువులు, ఉదాసీనత వైఖరి ఇక చాలని అధికారులను హెచ్చరించారు.ఆదివారం నగరపాలక కార్యాలయంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక శాఖల అధికారులతో పన్ను వసూళ్ల పురోగతిపై కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి పనులు వేగవంతంగా సాగాలంటే నిధుల లభ్యత అత్యంత కీలకమని, అందుకు మొండి బకాయిల వసూళ్లు తప్పనిసరిగా జరగాలని ఆయన పేర్కొన్నారు.దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న అగ్ర మొండి బకాయిదారుల జాబితాను సిద్ధం చేసి, వారి ఆస్తుల సీజ్, జప్తుకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు.





**మూడు ప్రత్యేక బృందాల ఏర్పాటు**

పన్ను వసూళ్ల లక్ష్య సాధన కోసం మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఆర్ఓ జునైద్ ఒక బృందంగాడిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ఓ స్వర్ణలత మరో బృందంగా కార్యదర్శి నాగరాజు, ఆర్ఓ వాజీద్ ఇంకో బృందంగా వ్యవహరించనున్నారుఈ బృందాలకు ఆర్ఐలు, ఏఆర్ఐలు, అడ్మిన్‌లు సహాయకులుగా ఉండాలని ఆదేశించారు. ప్రతి బృందం ఉదయం రెండు, సాయంత్రం రెండు చొప్పున రోజుకు మొత్తం పన్నెండు ఆస్తులను సీజ్ చేసి జప్తు ప్రక్రియ కొనసాగించాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, కార్యదర్శి నాగరాజు, ఎస్ఈ రమణమూర్తి, రెవెన్యూ అధికారులు జునైద్, వాజీద్, ఎంహెచ్ఓ నాగప్రసాద్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ మంజూర్ బాషతో పాటు ఆర్ఐలు, ఏఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ నందమూరి తారక రామారావు కి ఘన నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు







**గుత్తి జనవరి 18 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి పట్టణం ఎన్టీఆర్ సర్కిల్ నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిటి పెన్నిధి అయినటువంటి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు అనంతరం గుత్తి తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు పేదల పాలిటి పెన్నిధిగా నిలిచి పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం లాంటి అనేక మంచి పథకాలను అందించారు బడుగు బలహీన వర్గాల వారు ఈ రోజున రాజకీయంలో గాని అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారు అంటే అది ఒక మన స్వర్గీయ నందమూరి తారక రామారావు వలన మన ముందుకు సాగుతున్నామని తెలియజేశారు అలాంటి మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు బద్రివలీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు సూర్య ప్రతాప్ పట్టణ అధ్యక్షులు ఎం.కె చౌదరి మండల అధ్యక్షులు లక్ష్మీ రంగయ్య ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ పళ్ళ సాంబశివయ్య గుత్తి ఆయకట్టు చైర్మన్ కేశవ నాయుడు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ సీనా రమేష్ రాజా కోనంకి కృష్ణ శ్రీపురం సర్పంచ్ రామలింగమయ్య కేబి రామకృష్ణ ఏపీ మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పవన్ యాదవ్ మాజీ కౌన్సిలర్ సుంకన్న ఎస్ఎం భాష సరోజమ్మ పరమేష్ మాజీ సర్పంచ్ నరసింహులు మాజీ సర్పంచ్ వెంకట రాముడు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి డీలర్ సురేంద్ర చౌదరి డీలర్ హనుమంతు రెడ్డి రంగస్వామి నరేంద్ర యాదవ్ రామాంజనేయులు సురేంద్ర యాదవ్ ఊబిచర్ల సర్పంచ్ చితంబర్ శివ రఘు ఆయకట్టు చైర్మన్ శ్రీనివాసులు పరశురాం సుధాకర్ కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వేంపెంటలో ఎన్టీఆర్ 30 వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించిన టిడిపి నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, కంభం.మోహన్ గౌడ్

**పాములపాడు జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:-**

పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్ ల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి & యువ పురుషుడు నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఇతర టిడిపి నాయకులతో, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేంపెంట సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, పాములపాడు మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, తదితర నాయకులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సినిమాలలో యుగపురుషుడుగా, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడుగా అందరికీ సుపరిచితుడని అన్నారు. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఒక ప్రభంజనం అని అన్నారు. ఆయన ఒక సంచలనం, తెలుగువాడి





విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందిన మహానటుడని అన్నారు. రాజకీయాల్లో కూడా మహానాయకుడిగా రాణించి, గొప్ప మెజారిటీతో ముఖ్యమంత్రిగా గెలుపొందడం జరిగిందన్నారు. ఎన్టీ రామారావు తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారని అన్నారు. ఆయన ఒక తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందన్నారు. ఎన్టీ రామారావు సమాజమే దేవాలయం --ప్రజలే దేవుళ్లని నినదించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. కోట్లాది హృదయాల్లో కొలువైన ఎన్టీఆర్ నాకు నిత్యస్ఫూర్తి, మనకందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. ఆయన అడుగుజాడలలో మనమందరం నడిచి ప్రజల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మూల.లేనిన్ బాబు బాలస్వామి, శంకర్ రాముల నాయక్, చిన్నదరగయ్య, రామ్మోహన్ రెడ్డి, జనార్ధన్ నాయక్, స్వామినాయుడు గోపాలయ్య గొల్ల.బుజ్జి, బోయ.జనార్ధన్, సామన్న నాయక్, డాక్టర్ నరసింహుడు, వెంకటరాముడు, రాంబాబు నాయక్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు





**చిప్పగిరి, జనవరి, 18,( రిపబ్లిక్ న్యూస్)**

చిప్పగిరి స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు ఆదివారం నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పురుషోత్తం, బెల్డోన సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, మాజీ జడ్పిటిసి మీనాక్షి నాయుడు, ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పని చేస్తామని ఆయన అడుగుజాడలలో తెలుగు తమ్ముళ్లు నడుస్తామని తెలిపారు, మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది నిరుపేదల జీవితాలలో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు అని, బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధి కారంలో భాగస్వామ్యం కల్పించిన సమత వాది అని, స్త్రీలకు సాధ కారత నిచ్చిన సంస్కర్త స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానీయు నికి మృతికి నివాళులు అర్పిద్దామని వారు తెలిపారు, అనంతరం ఆలూరు నందు ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి గోవిందరాజులు, నగరడోన కిష్టప్ప, రామదుర్గం తిమ్మయ్య, సోము నాయుడు, మీసాల రామాంజనేయులు,ఏరూరు మహేష్ ,వైకుంఠ వెంకటేశ్వర్లు, ఏరూరు నరసింహులు, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ సామల్ల సంజీవ్కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రెండు లక్షల ఆర్థిక సహాయం



**రాయికల్ పట్టణం జనవరి 18( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంకు చెందిన సామల్ల సంజీవ్ జీర్ణ సంబంధితవ్యాధి తో అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేసుకునే ఆర్థిక స్తోమత లేని పరిస్థితుల్లో రాయికల్ మాజీ వైస్ చైర్మన్ గాంద్ర రమాదేవి అచ్యుత్ రావు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి సంజీవ్ అనారోగ్య పరిస్థితి తీసుకురాగా నిమ్స్ లో చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2 లక్షల రూపాయలు ఎల్ఓసిని వారి కుటుంబ సభ్యులకు జగిత్యాల పార్టీ కార్యాలయంలో అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంట నాయకులు గట్టు సతీష్ క్యాదాసు నాగయ్య ముసుకు నారాయణరెడ్డి హజారి వినోద్ రాజేష్ తదితరులు ఉన్నారు

## రాయికల్ భీమన్నవాడ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా బైరి నర్సయ్య



**రాయికల్ పట్టణం జనవరి 18( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోబీమన్నా వాడ పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు అధ్యక్షుడిగా బైరి నర్సయ్య ప్రధాన కార్యదర్శిగా అందే ప్రకాష్ ఉపాధ్యక్షుడిగా సంబరి లక్ష్మణ్ కోశాధికారిగా ధావనపల్లి గణేష్ లాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడు బైరి నరసయ్య మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## జగిత్యాలలో రోడ్డుప్రమాదం, ఇద్దరి మృతి





**రాయికల్ పట్టణం జనవరి 18( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కు చెందిన నవనీత్, సాయి, ధరూర్ కు చెందిన సృజన్ సంక్రాంతి సెలవుల కోసం జగిత్యాలకు వచ్చిన ముగ్గురు యువకులు ప్రమాదానికి గురయ్యారుఫ్రెండ్స్‌తో కలిసి రూరల్ మండలం పోరండ్ల వద్ద పార్టీ చేసుకుని కారు లో తిరిగి వస్తుండగా, మద్యం మత్తులో అతివేగంగా వెళ్తున్న వాహనం విద్యుత్ స్తంభాన్ని ఢీకొని, అనంతరం డివైడర్‌ను ఢీకొని బోల్తా పడ్డ కారు. ఈ ఘటనలో తీవ్రగాయాలపాలైన ముగ్గురు యువకుల్లో నవనీత్, సాయి తేజ ఆస్పత్రికి తరలించేలోపే మృతిచెందగా, సృజన్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### భూపతిపూర్ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్

## మూగాల సంజీవ చారిలకు సన్మానం



**రాయికల్ పట్టణం జనవరి 18( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో భూపతిపూర్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ గా నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్ మరియు ఉపసర్పంచ్ మూగల సంజీవ చారిల ను ఘనంగా సన్మానించడం జరిగిందిఅలాగే ఇటీవలే సంఘ సభ్యుల గుండోజి వెంకటరమణ గెజిటెడ్ హెడ్మాస్టర్ గా, బొగ రాజశేఖర్ ఫిజికల్ డైరెక్టర్ గా మరియు బొల్లె గంగాధర్ స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొందినందున సంఘం తరపున సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమం లో సంఘ అధ్యక్షులు గుగ్గిళ్ళ నర్సయ్య, క్యాషియర్ కామని లక్ష్మణ్, గుర్రం శ్రీనివాస్, బొల్లె చిన్నయ్య, గుర్రం మారుతి, కట్కం మధు మరియు కాకుస్తం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు




# ఎన్టీఆర్ ప్రతి తెలుగువాడి గుండెల్లో బ్రతికే ఉన్నారు

**వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**నగరంలో పలు చోట్ల ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం**

**పాల్గొన్న ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షుడు పూలనాగరాజు**

**తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు వినిపిస్తుంది:ఎంపీ అంబికా**



**అనంతపురం ప్రతినిధి, జనవరి 18, (రిపబ్లిక్ న్యూస్):**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత ఎన్టీఆర్ భౌతికంగా మన మధ్య భౌతికంగా లేకపోయినా, ప్రతి తెలుగు వాడి గుండెలో బ్రతికే ఉన్నారని... అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో ఆదివారం జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయం, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, జడ్పీ కార్యాలయం, ఆర్ట్స్ కళాశాల, ఏడీసీసీ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాల వద్ద భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

### విప్లవాత్మకమైన సంస్కరణలను తీసుకొచ్చారు

ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్టీఆర్ మన మధ్య లేకపోయినా..ఆయన్ని నేటికీ ప్రతి ఒక్కరు స్మరించుకుంటున్నారన్నారు. ఆయన తీసుకొచ్చిన ప్రతి పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించి.. ఎంతో మందిని ఎమ్మెల్యేలు, ఎంపీలను చేశారన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం ద్వారా దేశంలో ప్రతి పేదవాడికి ఆహారాన్ని అందించాలన్న స్ఫూర్తినిచ్చారన్నారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి అవడమే.. కాకుండా విప్లవాత్మకమైన సంస్కరణలను తీసుకొచ్చారని గుర్తు చేసుకున్నారు. అలాంటి తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళుతున్నారన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు చేసిన ఘనత మంత్రి నారా లోకేష్ కి మాత్రమే దక్కుతుందని దగ్గుపాటి అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తామంతా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

### తెలుగు వాడి ఆత్మగౌరవం తెలుగుదేశం పార్టీ

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగు వాడి పౌరుషం, ఆత్మగౌరవం గురించి మాట్లాడితే ముందుగా గుర్తొచ్చేది ఎన్టీఆర్ అన్నారు. పేదవాడి ఆకలి నుంచి తెలుగు వాడి ఆత్మగౌరవం నుంచి తెలుగుదేశం పార్టీ పుట్టిందన్నారు. అందుకే అది నేటికీ పేదల పక్షాన నిలబడుతోందన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేరు స్మరించుకుంటూనే ఉంటారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం నేటికీ ప్రజల పక్షాన ఉంటుందని ఆంధ్రప్రదేశ్ లో ఒక సువర్ణ పరిపాలన అందిస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నందుకు ప్రతి కార్యకర్త గర్వపడుతున్నారని అన్నారు. మరోవైపు జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ సంక్షేమం పుట్టిందే తెలుగుదేశం పార్టీ నుంచి అన్నారు. దేశంలో 144 సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మాది అన్నారు. పేదలంతా బాగుండాలని ఎన్టీఆర్ పరితపించాలని ఆయన స్ఫూర్తితో నేటికీ పరిపాలన సాగుతోందన్నారు. ఎన్టీఆర్ దేవునిలా ప్రతి ఇంట్లోనూ కొలుస్తున్నారని.. ఆయన వర్ధంతి సందర్భంగా ప్రతి ఒక్కరు నివాళులర్పించి స్మరించుకుంటున్నారని నాగరాజు అన్నారు.







# కాలనీ అభివృద్ధి కొరకు కృషి చేద్దాం

**సహాయ కార్యదర్శి కృష్ణ పిలుపు**

**ఐక్యమత్యంతో కాలనీను నిలబెట్టుకుందాం**

**కమిటీ సభ్యులు ఎర్రిస్వామి**



**అనంతపురం రూరల్, జనవరి 18, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో టీవీ టవర్ వనమిత్ర పార్క్ పక్కనున్న అంబేద్కర్ నగర్ కాలనీలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో అఖిల భారత రైతు కూలి సంఘం, ఐఎఫ్టియు, పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ జనరల్ ఫండ్ సమావేశంలో ముఖ్యమైన సమస్యలపై, కాలనీ మౌలిక సదుపాయాల కోసం చర్చించారు. అందులో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ పిలుపుమేరకు కాలనీ వాసులతో కాలనీ అభివృద్ధి కోసం అనేక సమస్యల పట్ల సుదీర్ఘంగా చర్చించారు. కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని చర్చించడం జరిగింది. రాబోవు రోజుల్లో కాలనీ అభివృద్ధి కొరకు అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి సాధించుకోవాలని పార్టీ పిలుపునిచ్చింది.

**కాలనీ సమస్యల పట్ల బాధ్యతగా ఉంటాం**
ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం కృష్ణ, పట్టణ పేదల సంఘం ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్ , జిల్లా కమిటీ సభ్యుడు తరిమెల రామాంజనేయులు, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు ఎర్రి స్వామి మాట్లాడుతూ అనేక కాలనీ సమస్యల పట్ల పరిష్కారం కొరకు మేము ముందు ఉంటామని కాలనీవాసులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పేదల సంఘం అధ్యక్షులు వీర్నారప్ప కమిటీ సభ్యులు కటారి రాజు, మున్న, అంజి, సరస్వతి, జయంతి, జయమ్మ, కల్లూరు శర్మస్ హోలీ, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఉల్లాసంగా ముగిసిన కబడ్డీ పోటీలు

**విజేతగా నిలిచిన ప్యాపిలి జట్టు**

**రెండో స్థానంలో అనంతపురం చెట్టు**

**విజేతలకు నగదు అందజేసిన అహుడ చైర్మన్ టిసి వరుణ్**







**అనంతపురం క్రీడలు, జనవరి 18,(రిపబ్లిక్ న్యూస్):**
గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించాలన్న సంకల్పంతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో గత రెండు రోజులపాటు ఏ నారాయణపురం గ్రామంలో జరిగిన కబడ్డీ పోటీలువిజయవంతంగా ముగిశాయి. ఫ్లడ్ లైట్ల వెలుతురులో జరిగిన ఫైనల్ పోటీలు ఎంతో ఉత్కంఠ గా జరిగాయి. ప్యాపిలి జట్టు అనంతపురం జట్టు హోరాహోరీగా తలపడ్డాయి. చివరికి ప్యాపిలి చెట్టునే విజయం వరించింది. రెండో స్థానంలో అనంతపురం జట్టు నిలిచింది. మూడవ స్థానంలో తాడిపత్రి జట్టు, నాలుగో స్థానంలో నారాయణపురం జట్టు సాధించింది. రెండు రోజులపాటు ఎంతో ఆసక్తిగా సాగిన ఈ పోటీలకు నిర్వాహకులు, జనసేన నగర కార్యదర్శులు వల్లంశెట్టి రమణ, లాల్ స్వామి రాయల్ లు పటిష్ట ఏర్పాట్లు చేశారు. గ్రామ పెద్దలతో పాటు జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. నగర అధ్యక్షులు పొదిలి బాబురావు పోటీలను పర్యవేక్షించారు. రెండవ రోజు ఫైనల్ మ్యాచ్ అనంతపురం, ప్యాపిలి జట్ల మధ్య ఎంతో ఆసక్తిగా సాగింది. ఈ పోటీలో ప్యాపిలి జట్టు గెలుపొంది విజేతగా నిలిచింది. మొదటి బహుమతి ప్యాపిలి జట్టుకు రూ. 30 వేలు, రెండవ బహుమతి అనంతపురం జట్టుకు రూ. 20,000, మూడవ బహుమతి తాడపత్రి జట్టుకు రూ. 10 వేలు, నాల్గవ బహుమతి నారాయణపురం జట్టుకు రూ. 5 వేలుతోపాటు మెమొంటోలు అందించారు.

**ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది**
ఈ సందర్భంగా టి సి వరుణ్ మాట్లాడుతూ.. ఈ కబడ్డీ పోటీలు ఎంతో ఆసక్తిగా సాగాయని.. 25 జట్లు ఈ పోటీలలో పాల్గొనడం, రెండు రోజులపాటు పోటీలు ఆసక్తిగా సాగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంత యువతలో ఎంతో ప్రతిభ దాగి ఉందని, దాన్ని వెలికి తీసేందుకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి పోటీలు నిర్వహించిన రమణ, లాల్ స్వామి లను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎప్పుడు క్రీడలను ప్రోత్సహిస్తుందని వరుణ్ పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా కార్యదర్శిలు ఇండ్ల కిరణ్ కుమార్, సంజీవిరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శిలు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి మేధార వెంకటేష్, నగర కార్యదర్శి సంపత్, నగర సహాయ కార్యదర్శి ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యుడు సంతోష్, వీరమహిళలు అనసూయ, శైలజ, దాసరి సరిత, నారాయణపురం గ్రామ పెద్దలు బళ్లారి తిరుపతయ్య, పెండ్యాల వెంకటప్ప, ఎత్తు రాజుల ప్రసాద్, వల్లం శెట్టి నాగరాజు, బళ్లారి వెంకటేశు, కంట సతీష్, కంఠ సుధాకర్, మామిళ్ళ రాము, పూలశెట్టి నారాయణస్వామి, రామంజి, లక్ష్మన్న, వనం శెట్టి రమేష్, పూల శెట్టి గణేష్, పావురాల బాబు, యనముల నాగార్జున, చాకలి జగన్, ా.ఆరిఫ్, అజయ్, సునీల్, బళ్ళారి తిలక్, మరియు నారాయణపురం గ్రామ యూత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించి ఉద్యోగులకు నిజమైన సంక్రాంతినిచ్చాం



**అమరావతి, జనవరి 18:** తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడటానికే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తెలిపారు. అప్పట్లో 'మదరాసి' అని అవహేళన చేస్తే తెలుగుజాతి ఒకటుందని ప్రపంచానికి గుర్తుచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు నివాళులర్పించారు.అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ రాకముందు చదువు లేని వ్యక్తులే రాజకీయాల్లో ఉండేవారని గుర్తు చేశారు. చదువుకున్నవారికే ఎన్టీఆర్ అధిక ప్రాధాన్యం ఇచ్చేవారని పేర్కొన్నారు. త్వరలో మరో 700 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామన్నారు. ఈ ఉగాదికి మరో 5 లక్షల గృహ ప్రవేశాలు కల్పిస్తామని చెప్పారు. సమర్థవంతంగా సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చినమాట ప్రకారం.. ఈ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మన పూర్వీకుల భూమికి గత పాలకుల ఫొటోలు పెట్టుకున్నారని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఎక్కడికి వెళ్లినా.. 80 శాతం ఫిర్యాదులు భూములపైనే ఉన్నాయని చంద్రబాబు గుర్తు చేశారు. కొంత మంది క్రెడిట్ చోరీ అని మాట్లాడుతున్నారని.. రూ.700 కోట్లు ఖర్చుపెట్టి సర్వే రాళ్లపై వాళ్ల ఫొటోలు వేసుకున్నారంటూ వైసీపీ అధినేత జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలు చెల్లించి.. నిజమైన సంక్రాంతి ఇచ్చామన్నారు. దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయని వివరించారు.ఎన్టీఆర్ వచ్చాకే కృష్ణా మిగులు జలాల్లో మనకు హక్కు ఉందని స్పష్టం చేశారని సీఎం గుర్తుచేశారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాల్సిన బాధ్యత తనపై ఉందని ఎన్టీఆర్ చెప్పారన్నారు. ప్రధాని మోదీ నాయకత్వానికి పూర్తిగా సహకరిస్తూ.. కీలకపాత్ర పోషిస్తున్నామన్నారు. ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదన్న ఆయన.. దేశం, రాష్ట్రం బాగుండాలనే కోరుకున్నామని అన్నారు. గొంతు మీద కత్తి పెట్టి టీడీపీని వీడమంటే.. ప్రాణాలు వదిలే కార్యకర్తలు ఈ పార్టీలో ఉన్నారని చంద్రబాబు చెప్పారు.

# బలహీన వర్గాల వారిని నాశనం చేసిన జగన్





**అమరావతి, జనవరి 18:** కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సంక్రాంతి పండగను వైభవంగా జరుపుకున్నారని.. కానీ వైసీపీ నేతలు మాత్రం ఇంకా సైకో ఆలోచనల్లోనే ఉన్నారని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా.. ఆదివారం రాజధాని అమరావతిలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. చిత్రసీమతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సీఎంగా ఎన్టీఆర్ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు.మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. వైసీపీ నేతల వైఖరిని ఎండగట్టారు. శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా వైసీపీ మారిందంటూ ఆ పార్టీపై నిప్పులు చెరిగారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వివరించారు. ఆదివారం దావోస్ పర్యటనకు సీఎం చంద్రబాబు వెళ్తున్నారన్నారు. చంద్రబాబు ఆలోచనలు ఎపుడు రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమంపైనే ఉంటాయని అనగాని అన్నారు.వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా.. జంతు బలులు చేశారని మంత్రి విమర్శించారు. నాయకుడికి ఏది నచ్చుతుందో అదే వైసీపీ వాళ్లు చేశారని.. అది వారి నైజమని అభివర్ణించారు. గత ప్రభుత్వంలో సబ్ ప్లాన్ నిధులు తీసివేశారన్నారు. బలహీనవర్గాల వారిని నాశనం చేశాడంటూ జగన్‌పై నిప్పులు చెరిగారు. మహిళలను జగన్ ప్రభుత్వం కించపరిచిందంటూ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తోందని కుండబద్దలు కొట్టారు. ఎపుడో జరిగిన జల్లికట్టు ఫొటోలు, వీడియోలను వైసీపీ సైకోలు ట్రోల్ చేశారని గుర్తుచేశారు. పల్నాడులో రెండు కుటుంబాల మధ్య జరిగిన వివాదాన్ని పార్టీకి అంటగట్టేందుకు వైసీపీ పాకులాడిందని చెప్పారు. తప్పుచేసిన వారిని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సినీ, రాజకీయ చరిత్రలో ఎన్టీఆర్ విప్లవం: మంత్రి నారాయణసినీ, రాజకీయ చరిత్రలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ ఓ విప్లవం సృష్టించారని మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణ తెలిపారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో కలిసి నారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అందరికీ కూడు, గూడు, గుడ్డ ఉండాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ అనేక పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. ఆయన చేపట్టిన పథకాలను నేటికీ కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. మంచి నాణ్యతతో కూడిన బియ్యాన్ని ప్రజలకు పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఎంతో మంది యువకులకు రాజకీయాల్లో ప్రవేశం కల్పించారని గుర్తు చేశారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ.. తెలుగు ప్రజల్లో ఆత్మగౌరవం నింపిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తెలుగు ప్రజల రోషాన్ని, పౌరుషాన్ని ప్రపంచానికి చాటారన్నారు. దేశ రాజకీయాల్లో సమూలమైన మార్పులు తెచ్చి.. తద్వారా చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ మనకు దూరమై 30 ఏళ్లు అవుతున్నా.. ఇప్పటికీ ప్రజలు ఆయన సేవలు మరువలేదని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ బాటలోనే టీడీపీ కార్యకర్తలు నడుస్తున్నారని ఆమె వివరించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. వందలాది మంది రక్తదానం చేశారు.తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి గొంతుకనిచ్చిన అసాధారణ నేత ఎన్టీ రామారావు అని హెూంమంత్రి వంగలపూడి అని అభివర్ణించారు. అసాధ్యం అనుకున్న దాన్ని సాధ్యం చేసి చూపిన అసామాన్య నాయకు డంటూ ఎన్టీఆర్‌పై ప్రశంసలు కురిపించారు. ఎన్టీఆర్ అంటే ఈ తరానికి పుస్తకాలలో చదివిన చరిత్ర కాదని.. చిన్నప్పటి నుంచీ వారిపై ప్రభావం చూపిన మహా వ్యక్తి అని పేర్కొన్నారు. తెరమీద ఆయన్ను దేవుడిగా చూసినవాళ్లు.. రాజకీయాల్లోకి వచ్చాక కూడా అలాగే పూజించారని వివరించారు.ఆత్మగౌరవం అనేది అప్పుడో రాజకీయ నినాదం మాత్రమే కాదు.. ఎన్టీఆర్ ఢిల్లీని ఢీకొట్టిన తీరు.. చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని హెూంమంత్రి వివరించారు. రాష్ట్రాలు తలవంచి నిలబడే కాలంలో తెలుగు ప్రజల తరఫున తలెత్తి నిలబడిన నాయకుడని ప్రశంసించారు. పేదవాడి ఆకలి గురించి మొదటిసారి ఆలోచించింది ఎన్టీఆర్ ప్రభుత్వ కాలంలోనే అంటూ వివరించారు. ప్రస్తుతం.. మనం అమలుచేస్తున్న అమ్మ ఒడి, పేదవాడి ఇంటికి బియ్యం, ఆడబిడ్డల గౌరవం, గ్రామాలకు గుర్తింపు.. ఇవన్నీ స్కీమ్స్ కాదని.. ఎన్టీఆర్ ఆలోచన నుంచి వచ్చిన నిర్ణయాలని మంత్రి అనిత గుర్తు చేశారు. ప్రభుత్వం అంటే ప్రజలకు అండగా నిలబడే వ్యవస్థ అనే భావనను ప్రజలకు కలిగించింది ఎన్టీఆర్ అని స్పష్టం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



**గుంటూరు జిల్లా:** టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్య రావు, స్థానిక ఎమ్మెల్యే నసీర్, ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్, ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణతో పాటు పలువురు పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.భీమవరం.జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఏపీఐఐసీ ఛైర్మన్, టీడీపీ జిల్లాధ్యక్షుడు మంతెన రామరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారీగా టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. చిలకలూరిపేటలోలో.ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా.. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఎడ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కరిముల్లా, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలు.. ఆరు రోజుల పాటు జరుగనున్నాయి. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ జన్మదినం రోజున ముగియనున్నాయి. విశాఖ పట్నం.స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు పాలనలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయని విశాఖ ఎంపీ శ్రీభరత్ స్పష్టం చేశారు. అధికారం శాశ్వతం కాదు, దానిని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మేలు జరగాలని ఎన్టీఆర్ ఆకాంక్షించారు. ఆయన స్థాపించిన టీడీపీలో తాను ఎంపీగా సేవలందించడం గర్వంగా ఉందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. అంతకుముందు నగరంలోని బీచ్ రోడ్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి విశాఖ ఎంపీ శ్రీ భరత్‌తోపాటు ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, గణబాబు, వెలగపూడి రామకృష్ణ, ఎమ్మెల్సీ చిరంజీవి రావు, జిల్లా అధ్యక్షుడు పట్టాభితోపాటు భారీగా కార్యకర్తలు హాజరయ్యారు.గంటా శ్రీనివాసరావు.చలనచిత్ర రంగంలో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రిగా తనదైన శైలిలో పాలన అందించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రజలే దేవాలయం అన్న సిద్ధాంతంతో ముందుకు వెళ్లారని చెప్పారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ దిగ్విజయంగా ముందుకు వెళుతుందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలతోపాటు సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్తామని స్పష్టం చేశారు.అనకాపల్లి జిల్లా.నర్సీపట్నంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు.కర్నూలు జిల్లా. పత్తికొండ మార్కెట్ యార్డు వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్, టీడీపీ కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎన్టీఆర్ జిల్లా..బీసీలకు మొట్టమొదటిసారిగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెట్టిన మహెూన్నత నేత ఎన్టీఆర్ అని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వెల్లడించారు. రాయలసీమకు తాగునీరు సాగునీరు అందించిన భగీరథుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఏపీలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధితోపాటు పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనుల్లో పురోగతితోపాటు పరిశ్రమ ఏర్పాటుతో ఏపీ.. దేశంలోనే నెంబర్ వన్‌గా ఎదుగుతుందన్నారు. గొల్లపూడి, గుంటుపల్లి, కొండపల్లిలో.. ఎన్టీఆర్ 30వ వర్ధంతిని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఘనంగా నిర్వహించారు.శ్రీ సత్యసాయి జిల్లా.భారతదేశ రాజకీయాలలో ఒక సంచలంగా మొదలైన ప్రస్థానం ఎవరిదైనా ఉందంటే ఆల్ టైం రికార్డ్ ఎన్టీఆర్‌దేనని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కదిరి పట్టణంలో స్థానిక సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి.. ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. టీడీపీ స్థాపించిన 90 రోజుల్లో అధికారంలోకి రావడం చారిత్రాత్మకమని అభివర్ణించారు. పటేల్, పట్వారి వ్యవస్థలకు చరమ గీతం పాడిన మహెూన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు పేరు మీద పేదలకు కిలో రూ. 2లకే బియ్యం అనేది జీవితంలో గుర్తుండిపోయే పథకమని పేర్కొన్నారు. అందుకే ఎన్టీఆర్ పూజ్యుడు చిరస్మరణీయుడని అభివర్ణించారు. రాజకీయ పార్టీలు.. సేవా కార్యక్రమాలు చేయడం అనేది టీడీపీ ఆవిర్భావం తర్వాతనే వచ్చాయని వివరించారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేద్దామంటూ పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# విశాఖలో మరో కీలక కార్యాలయం కేంద్ర హెూం శాఖ నిర్ణయం



**విశాఖపట్నం:** విశాఖపట్నానికి మరో కీలక కేంద్ర ప్రభుత్వ కార్యాలయం రానుంది. కేంద్ర హెూం శాఖ పరిధిలో పనిచేసే ఇమిగ్రేషన్ బ్యూరో కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనితో ఉత్తరాంధ్ర ప్రజలకు విదేశీ ప్రయాణాల విషయంలో పెద్ద ఊరట లభించనుంది. ఇప్పటివరకు ఇమిగ్రేషన్ ప్రక్రియల కోసం హైదరాబాద్, చెన్నై వంటి నగరాలపై ఆధారపడాల్సి వస్తుండగా, ఇకపై విశాఖ నుంచే ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం విశాఖ విమానాశ్రయం దేశీయ ప్రయాణాలకు మాత్రమే పరిమితమై ఉంది. అంతర్జాతీయ విమానాలు ప్రారంభించాలంటే ఇమిగ్రేషన్ సదుపాయాలు తప్పనిసరి. ఈ నేపథ్యంలో విశాఖలో ఇమిగ్రేషన్ బ్యూరో కార్యాలయం ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.కేంద్ర హెూం శాఖ అధికారికంగా ఈ నిర్ణయం తీసుకోవడంతో అవసరమైన ప్రక్రియలను వేగంగా పూర్తి చేయనున్నారు. విమానాశ్రయంలో అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బంది నియామకంపై సంబంధిత శాఖలు దృష్టి సారించాయి. ఇమిగ్రేషన్ బ్యూరో కార్యాలయం ఏర్పాటు కావడం వల్ల విశాఖ విమానాశ్రయానికి అంతర్జాతీయ గుర్తింపు లభించే అవకాశాలు పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. అతివల డైరెక్షన్ లో అమ్మల జాతర.. నూతన మేడారం ట్రస్ట్ బోర్డ్ కమిటీవిదేశీ విమానాల నిర్వహణతో పాటు కార్గో సేవలు కూడా విస్తరించే అవకాశం ఉంది. దీని వల్ల వ్యాపారం, పరిశ్రమలు, పర్యాటక రంగానికి కొత్త ఊపొస్తుందని అంచనా. ముఖ్యంగా ఐటీ, ఎగుమతులు, విద్యార్థుల విదేశీ ప్రయాణాలకు ఇది ఎంతో ఉపయోగపడనుంది.ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల ప్రజలు కూడా విశాఖ విమానాశ్రయాన్ని వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుంది. కేంద్ర ప్రభుత్వ కార్యాలయం రావడం వల్ల ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు. మొత్తంగా విశాఖను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఇది మరో కీలక అడుగుగా అధికారులు పేర్కొంటున్నారు.

# రిజిస్ట్రేషన్లపై కీలక నిర్ణయం ఒక్కరోజులోనే మ్యూటేషన్



**అమరావతి, జనవరి 18:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత ఏడాది ఆగస్టు నెలలో 'అర్బన్ ఆటో–మ్యుటేషన్ ఆఫ్ ప్రాపర్టీస్ణ అనే కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. రాష్ట్రంలోని సుమారు 17 మున్సిపల్ కార్పొరేషన్లలో దీన్ని ప్రారంభించింది. దీనికన్నా ముందు గ్రామీణ ప్రాంతాల్లో రూరల్ ఆటో మ్యుటేషన్ కార్యక్రమాన్ని అమలు చేసింది. దీని ద్వారా ఎవరైనా ఆస్తిని అమ్మాలన్నా, కొనాలన్నా, వారసత్వంగా పొందాలన్నా, లేదా బహుమతిగా ఇవ్వాలన్నా, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారానే చేయించుకోవాలి. ఇలా చేస్తే, ప్రభుత్వ రికార్డుల్లో ఆస్తి వివరాలు వెంటనే అప్‌డేట్ అవుతాయి.గతేడాది ఆగస్టు 1 నుంచి 17 మున్సిపల్ కార్పొరేషన్లలో ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రారంభించిన 'ఆటోమేటిక్ మ్యుటేషన్ సిస్టం' మంచి ఫలితాలనిస్తోంది. ఈ కొత్త విధానం వల్ల నగరపాలక సంస్థల్లో ఆస్తుల రిజిస్ట్రేషన్లు జరిగిన రోజే పేరు మార్పు ప్రక్రియ కూడా పూర్తవుతోంది. ఈ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత గత ఐదు నెలల్లోనే రాష్ట్రంలో 23 వేల ఆస్తుల మ్యుటేషన్లు ఈ ఆటోమేటిక్ పద్ధతిలో పూర్తయ్యాయి. దీనివల్ల అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట పడటంతో పాటు, ఆస్తుల రిజిస్ట్రేషన్ల తర్వాత పేరు మార్పులో ఆలస్యం అవ్వడం లేదు.ఈ విధానం అమలు చేయడానికి ముందు, అంటే పాత పద్ధతిలో ఆస్తులు కొనుగోలు చేసినవారు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక, మున్సిపల్ కార్పొరేషన్లకు వెళ్లి ఆస్తిపన్ను దస్త్రాల్లో తమ పేరు మార్చుకోవడానికి దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. ఇందుకోసం అక్కడ సిబ్బంది మ్యుటేషన్ ఫీజుతో పాటు అదనంగా డబ్బులు అడిగేవారని, ఇవ్వకపోతే పేరు మార్పు ప్రక్రియను ఆలస్యం చేసేవారనే ఆరోపణలు ఉండేవి.

# కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర పండుగగా జరుపుకొందాం



**అమరావతి:** 'కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించి కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యుల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకుంది. ఈ నెల 20న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం' అని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్ పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే సీఎం చంద్రబాబు తూర్పుగోదావరి జిల్లా పెనుగొండలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం 25 రాష్ట్ర పండుగలను ప్రకటిస్తే వాటిలో మూడు ఆర్యవైశ్యులకు చెందినవే ఉన్నాయి. ఇది కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఇచ్చిన గౌరవం. పొట్టి శ్రీరాములు పేరుతో స్మృతివనం నిర్మించాలని సీఎంని కోరగా స్పందించి అమరావతి నడిబొడ్డున 6.8 ఎకరాలను కేటాయించారు. మార్చి 16న పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు ప్రతీకగా 58 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించనున్నాం. పెనుగొండ గ్రామాన్ని వాసవీ పెనుగొండగా మారుస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేసిందన్నారు.

# అధికారం ఉంటే ఒకలా లేకుంటే మరోలా



**అమరావతి:** 'సొంత ప్యాలెస్‌లకు రూ.వేల కోట్లు ఖర్చు చేసిన జగన్... ప్రజా రాజధానికి మాత్రం నయా పైసా ఖర్చు పెట్టలేదు' అని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'రాష్ట్రానికి మంచి రాజధాని ఎంత అవసరమో... ఆ రాజధానిపై ప్రజల్లో నమ్మకాన్ని కలిగించడం కూడా అంతే అవసరం. అధికారం లేనప్పుడు అసెంబ్లీ సాక్షిగా రాజధానికి జై అన్న జగన్, అధికారంలోకి వచ్చిన తర్వాత నై అని అన్నారు. నయవంచనకు అసలైన రూపం జగనే. జగన్ కారణంగా ఐదేళ్లు రాష్ట్రానికి రాజధాని లేకుండా ప్రజలు బాధపడాల్సి వచ్చింది. కులాల మధ్య చిచ్చు, ప్రాంతాల మధ్య విషం నింపడమే జగన్‌రెడ్డి నీచ రాజకీయం. అమరావతిని ఒక ప్రాంతానికే చెందిన నగరంగా చిత్రీకరించడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. పీపీపీ విధానంలో వచ్చే సంస్థల యజమానులను తాము రాగానే అరెస్టు చేస్తామని బెదిరించడం జగన్ జుగుప్సాకర రాజకీయానికి తార్కాణం. 11 సీట్లకు పడిపోయినా, జగన్ తాచుపాము బుద్ధి మారకపోవడం దౌర్భాగ్యం' అని మంత్రి మండిపడ్డారు.

# పోటీపడి మద్యం సేవించి ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు మృతి



**అమరావతి :** ఉల్లాసంగా సంక్రాంతి పండుగను జరుపుకునేందుకు వచ్చి పోటీ పడి మద్యం సేవించిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు దుర్మరణం పాలయ్యారు. అన్నమయ్య జిల్లా కంభంవారిపల్లె మండలం బండవంటిపల్లెకు చెందిన ఆరుగురు యువకులు శనివారం మద్యం తాగేందుకు గ్రామశివారుకు వెళ్లారు.వారి మధ్య మద్యం తాగే విషయంలో పోటీగా 19 బీర్లు తాగడంతో పుష్పరాజ్(27), మణి కుమార్(35) అనే ఇద్దరు తీవ్రంగా అస్వస్థతకు గురయ్యారు. అనంతరం వీరిని పీలేరులో ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మణికుమార్ మృతి చెందాడు. చికిత్స పొందుతూ పుష్పరాజ్ మృతి చెందాడు. పుష్పరాజ్‌కు ఇంకా వివాహం కాలేదని, మణికుమార్‌కు భార్య, కుమారుడు ఉన్నారని పోలీసులు తెలిపారు.

# బీవీపీఎల్ సీజన్3 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

## విజేతలకు ఘనంగా బహుమతుల ప్రదానం

**రిపబ్లిక్ న్యూస్ )జనవరి 18**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని బుజరంపేట్ మరియు వెంకటాపూర్ బి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఉమ్మడి బీవీపీఎల్ సీజన్3 క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఐదు జట్లు పాల్గొన్నాయి. రైజింగ్ లెవెన్ స్టార్స్, గోల్డెన్ ఈగల్స్, ఫైర్ బుల్స్, రాయల్ స్ట్రైకర్స్, తలైవా టైగర్స్ జట్లు ఉత్సాహంగా పోటీపడి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రారంభం నుంచి ఫైనల్ వరకు ప్రతి మ్యాచ్ కూడా ఉత్కంఠభరితంగా సాగింది. నేడు జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతమైన ఆటతీరుతో గోల్డెన్ ఈగల్స్ జట్టు ప్రత్యర్థి జట్టును ఓడించి విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ. 6,000 నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేశారు. అలాగే ఫైనల్‌లో పోరాడి రన్నర్–అప్‌గా నిలిచిన తలైవా టైగర్స్ జట్టుకు రూ. 4,000 నగదు బహుమతి ప్రదానం చేశారు. విజేతలకు బహుమతులను గ్రామ సర్పంచ్ పట్లోళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు




మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. క్రీడల ద్వారా స్నేహభావం, ఐక్యత పెరుగుతాయని పేర్కొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ సహకరించిన ఫస్ట్ మరియు సెకండ్ బహుమతి సునీత లక్ష్మారెడ్డి నగదు ఇచ్చారు దాతలు పట్లోళ్ల శ్రీనివాస్, నాయికోటి శ్యాంసుందర్రావు, పట్లోళ్ల సురేష్ సార్, నాయికోటి లింగం, పంచాయతీ సెక్రటరీ రాజి రెడ్డి, కర్నె జగన్మోహన్ రెడ్డి, కౌడిపల్లి గోపాల్, కొత్తపల్లి ప్రభాకర్, ఆకుల శేఖర్, సంద్రు యాదయ్య టోర్నమెంట్ ఆర్గనైజర్స్ సత్యనారాయణ,గోపాల్ మాట్లాడుతూ, గ్రామంలో ఇంత పెద్ద స్థాయిలో బీవీపీఎల్ సీజన్3ను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన గ్రామ పెద్దలు, దాతలు, యువకులు, క్రీడాకారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన టీం కెప్టెన్లు మైపాల్, వెంకటేశం, రమేష్, రవి, మహేందర్, గ్రామ సర్పంచ్ పట్లోళ్ల శ్రీనివాస్,ఉప సర్పంచ్ కౌడిపల్లి గోపాల్, సర్పంచ్ రవళిక రమేష్ సర్పంచ్ దుర్గమ్మ సత్తయ్య పంచాయతీ సెక్రెటరీ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ వనజ శ్యాంసుందర్రావు, నాయికోటి లింగం, కర్నె జగన్మోహన్ రెడ్డి,గాజుల శ్రీనివాస్ ఆంజనేయులు, సురేష్, అశోక్, బీరప్ప, ప్రభాకర్, వీరేశం, శేఖర్, విద్యాసాగర్, సిద్ధి రాములు, మధు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు, టీం సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ బీవీపీఎల్ సీజన్3 క్రికెట్ టోర్నమెంట్ గ్రామంలో క్రీడా సంస్కృతిని మరింత ప్రోత్సహించిందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా పోటీలు మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్వాహకులను గ్రామ యువత కోరింది.

# 20న నిరుద్యోగ తెలంగాణ కళాకారుల పోరు దీక్ష

## - చలో ఇందిరాపార్క్

**మెదక్ జిల్లా జనవరి 18( రిపబ్లిక్ న్యూస్)**



ఆదివారం రోజు మెదక్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యమ కళాకారులు దీక్షకు 20వ తేదీ ఈనాడు జరగబోయే పోరుదీక్షకు మద్దతుగా వాల్పోస్టర్ రిలీజ్ చేసి మెదక్ లో అతికించడం జరిగింది. తెలంగాణ నిరుద్యోగ ఉద్యమ కళాకారుల సమస్యలను పరిష్కారం కోసం ఈనెల 20వ తేదీ నాడు హైదరాబాద్ లో ఇందిరాపార్క్ వద్ద జరుపబోయేనిరుద్యోగ ఉద్యమ పోరుదీక్ష కార్యక్రమాన్ని సంబంధించిన వాల్పోస్టర్లను నేడు మెదక్ జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. ఈ దీక్షకు తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ కళాకారులు తప్పక హాజరు కాగలరని మెదక్ జిల్లా అధ్యక్షులు గుడాల సత్యనారాయణ తెలిపారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తమ ఆట పాటలతో చైతన్యం నింపినకళాకారుల పరిస్థితిని నేడు దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు . నిరుద్యోగ కళాకారులను గుర్తించి వారికి తక్షణం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరు దీక్ష ద్వారా ప్రభుత్వానికి ఒత్తిడి తీసుకురావాలని మా లక్ష్యం అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ కళాకారుల జిల్లా అధ్యక్షులు గుడాల సత్యనారాయణ, శేఖర్ చారి, శ్రీశైలం గౌడ్, భూమయ్య, గుడాల చంద్రశేఖర్, మన్నె యాదగిరి పాల్గొన్నారు.

# ఆరో వార్డు స్వతంత్ర అభ్యర్థిగా యువ నాయకురాలు.

## మీ ఇంటి ఆడ బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి.-జెల్ల అశ్విని.

**అందోల్ జనవరి 18 ( రిపబ్లిక్ న్యూస్)**



అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆరో వార్డ్ స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి , యువ నాయకురాలు జెల్ల అశ్విని బరిలో ఉంటున్నానని ఆమె తెలియజేశారు. మీ ఇంటి బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా అని యువ నాయకురాలు అన్నారు. మోసపూరితమైన పార్టీలకు నమ్మకుండా అవకాశం ఇవ్వండి, మీ ఇంటి ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆదరించండి జెల్ల అశ్విని అన్నారు.

# 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ , స్వతంత్ర అభ్యర్థులు.

## ఎవరైనా సరే వార్డు కి చెందిన వారై ఉండాలి.

## ఆ వ్యక్తి నే గెలిపించుకుంటాం. 6వ వార్డు ప్రజల మంతనాలు.

**అందోల్ జనవరి 18 ( రిపబ్లిక్ న్యూస్ )**




అందోల్ జోగిపేట మున్సిపల్లో 6వ వార్డ్ కౌన్సిలర్ బరిలో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ,ఎవరు నిలిచిన ఆ వార్డ్ కి సంబంధించిన వ్యక్తి ఉండాలి అలాంటి వ్యక్తినే మేము గెలిపించుకుంటామని గ్రామ ప్రజలు వ్యక్త పరుస్తున్నారు. గత ప్రభుత్వంలో ఆరో వార్డు నుంచి సంబంధించిన వ్యక్తి కావాలని ఓటర్లు ఒక ఉద్దేశం తో ఆవ్యక్తిని గెలిపించుకున్నారు. ఇప్పుడు అదే ఉద్దేశంతో ఈ ఎన్నికల్లో కూడా గ్రామ ప్రజలు అదే ఎవ్వరైనా సరే ఆరో వార్డు కి సంబంధించిన వ్యక్తి ఉండాలి అని ఆరో వార్డు ప్రజలు వారి అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు..పార్టీకి సంబంధం లేకుండా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు సంబంధం లేకుండా ఎవరైతే ఆరోవార్డ్ నుంచి బరిలో ఉంటారో అలాంటి వ్యక్తికి ఓటు వేస్తామని గ్రామ ప్రజలు వారి సొంత అభిప్రాయాన్నీ ఒకరికి ఒకరు పంచుకుంటున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేర ఇసుక అక్రమ రవాణా.

## వెంకటాపూర్ లో పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణాల్లో ఇసుక అక్రమ నిల్వలు.

## పట్టించుకోని రెవెన్యూ అటవీ శాఖల అధికారులు

**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 18( రిపబ్లిక్ న్యూస్)**




రాజకీయ నాయకుల అండదండలతో ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. కొల్చారం మండలం వెంకటాపూర్, కొంగోడు తదితర ప్రాంతాల నుండి రాత్రి సమయాలను అటవీ ప్రాంతాలు, హల్దీ వాగు నుండి ఇసుక అక్రమ రవాణా చేసి గ్రామ సమీపంలో రోడ్ల పక్కన నిల్వ ఉంచుతున్నారు. మండలంలోని వెంకటాపూర్ లో అటవీ ప్రాంతం నుండి రాత్రి సమయాల్లో తీసుకువచ్చిన ఇసుకను క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనాలలో నిలువ చేశారు. గ్రామానికి చెందిన సర్పంచ్ కుమారుడి ప్రమేయంతోనే రాత్రి సమయాల్లో ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఇందిరమ్మ ఇంటికి బాత్రూం నిర్మాణానికి ఇసుక తీసుకువస్తే కేసులు నమోదు చేసే రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు సర్పంచ్ కుమారునికి అక్రమ రవాణాలో సహకరిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అటవీశాఖ అధికారులు ఇసుక అక్రమ రవాణా దారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై కొల్చారం తహసిల్దార్ శ్రీనివాసాచారిని వివరణ కోరగా ఇసుక డప్పుల విషయం తన దృష్టికి రాలేదని విచారణ జరిపి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# రాయికల్ లో ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

**రాయికల్ పట్టణం జనవరి18( రిపబ్లిక్ న్యూస్)**

తెలుగుదేశం పార్ట వ్యవస్థాపకులు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆరాధ్య దైవం,విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని జగిత్యాల జిల్లా అడ్ హాక్ కమిటీ కన్వీనర్ సోమ నారాయణ రెడ్డి అన్నారు

ఆదివారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం పాత బస్సు స్టాండ్ అంగడి బజార్ లో గల తెలుగుదేశం పార్టీ జెండా గద్దె వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి 30వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్టీఆర్ సామాన్య ప్రజలను పేదలను బడుగు బలహీన వర్గాల



ప్రజలను రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు

పటేల్ పట్వారీ వ్యవస్థను నిర్మూలించి దొరతనాన్ని ఉక్కుపాదంతో అణిచివేసి ప్రతినిత్యం ప్రజల అవసరాలు తెలుసుకుని అభివృద్ధి దిశలో నడిపిన ఏకైక ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని కొనియాడారు

డ్వాక్రా మహిళ సంఘాలకు నాంది పలికి మహిళలంటే ఆదిపరాశక్తి మహిళలకు ప్రతి రంగంలో 50 శాతం రిజర్వేషన్ ఉండాలని ప్రతి రంగంలో ముందుండాలని మహిళలను ప్రోత్సహించిన మహా యోధుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. అనంతరం స్వీట్లు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సాహెబ్ హుస్సేన్, కల్లెడ రాజరెడ్డి,బొల్లారపు రాజేశం,ఎస్.కె మున్వర్, మహమ్మద్ యూనిస్ ఖాన్, ఎలిగేటి చంద్రశేఖర్, సిద్ధల భీమయ్య,పల్లికొండ శ్రీను, తెలుగుదేశం పార్టీ అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# సమరానికి సిద్ధం అంటున్న యూట్యూబ్ ఛానల్ నర్సన్న ముచ్చట్లు

## అందోలు జోగిపేట 1వ కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా అజ్జిగల్ల నర్సింలు..

**ఆందోల్ జనవరి 18 రిపబ్లిక్ న్యూస్**



కొత్తగా రిజర్వేషన్లు మారటంతో కొత్తవారిలో ఉత్సాహం నెలకొంది ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ 1వ వార్డు రిజర్వేషన్ ఎస్సీ జనరల్ రావడంతో గత కొంతకాలంగా యూట్యూబ్ ఛానల్ నడుపుతున్న నర్సన్న ముచ్చట్లు (అజ్జిగల్ల నర్సింలు ) ఆందోల్ జోగిపేట్ చుట్టుపక్కల గ్రామాల్లో నర్సన్న ముచ్చట్లు అనే వ్యక్తిని గుర్తుపట్టని వారు అంటూ ఎవ్వరు వుండరు అనే నమ్మకంతో నా వార్డు సభ్యుల అండదండలు నాకే ఉంటాయి అనే భావనతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కావున మీ అండదండలు ఆశీస్సులు నాకే ఉండాలని వార్డు సభ్యులను కోరాడు.

# ప్రజాసేవకై వస్తున్న సంగారెడ్డి13 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా బేగరి నాగమణి జీవన్ ముడి

## సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికలలో 13వ వార్డు నుండి బేగారి నాగమణి బేగరి జీవన్ మూడి కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు సిద్ధం

## 13వ వార్డు ప్రజలకు నాగమణి ఆమె తనయుడు జీవన్మడి విజ్ఞప్తి

**ఆందోల్ జనవరి 18( రిపబ్లిక్ న్యూస్**





సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికలకు సమరానికి సై అన్ని రకాలుగా సిద్ధమయ్యే ప్రజలతో మమేకమై ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను బేగారి నాగమణి బేగరి జీవన్ మూడి సంగారెడ్డి నియోజకవర్గంలో సంగారెడ్డి మున్సిపాల్ 13వ వార్డు సభ్యునిగా బేగరి నాగమణి ప్రజలకు అందుబాటులో ఉండి ఆ వాడు అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానని ప్రజలంతా నాకు సహకరించి ఓట్లు వేసి గెలిపించిన వెంటనే పలు రకాల అభివృద్ధి పనులకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు

# సిపిఎం ఉద్యమ నిర్మాణంలో తెలకపల్లి.నరసింహయ్య కృషి మరువలేనిది.

## నరసింహయ్య ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి...: టి. రమేష్ కుమార్

**నంద్యాల బ్యూరో, జనవరి 18,(రిపబ్లిక్ న్యూస్):**

ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఎం పార్టీ నిర్మాణంలో టి.నరసింహయ్య ఎనలేని కృషి చేశారని, ఆయన పాత్ర మరువలేనిదని సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ అన్నారు. ఆదివారం నరసింహయ్య వర్ధంతి సందర్భంగా సిపిఎం కార్యాలయంలో నంద్యాల సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ కార్యదర్శి దర్శనం. లక్ష్మణ్ అధ్యక్షతన టి.నరసింహయ్య వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్, నరసింహయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూసిపిఎం ఉద్యమ నిర్మాణంలో టి.నరసింహయ్య ది ప్రత్యేక స్థానమన్నారు. 1964 తరువాత పార్టీ లోని అత్యధిక వర్గం నక్సలిజంతో విడిపోయాక ఒక్కడే జిల్లా అంతటా తిరిగి ఉద్యమాన్ని నిర్మించారన్నారు. లిలికార్యకర్తల్లో సైదాంతిక అవగాహన కల్పించడంలోనూ,జాతీయ అంతజాతీయ పరిస్థితులను అంచనా వేయడంలోనూ, జిల్లా లో నీటిపారుదల రంగంలోనూ, రైతంగా వ్యవసాయ, విద్యార్థి, యువజన సంఘాలను నిర్మించడములోనూ నరసింహయ్య గారి పాత్ర ఆమోగమన్నారు. ఆయన సైదాంతిక బాట ఉద్యమకారులకు స్ఫూర్తి దాయకమన్నారు. అప్పట్లో యువత లో సోషలిజం పట్ల ఉతేజన్ని నింపడంలోనూ, సమస్యలను అంచనా వేయడంలోనూ, పేద, నిరుపేద




అట్టడుగు వర్గాల ప్రజలకోసం నరసింహయ్య ఆనాడు పని చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా సిపిఎం ను నిర్మించడంలోనూ, విస్తరించడంలోనూ నరసింహయ్య తీవ్ర కృషి చేశారని రమేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన చూపిన బాటలో ప్రయాణిస్తు ప్రజాసమస్యలపై పోరాటాలు చేయడం తోనే ఆయనకు నిజమైన నివాళ్లు అర్పించిన వాళ్ళమౌతామని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు మాట్లాడుతూ నరసింహయ్య ఉద్యమ నాయకులకు స్ఫూర్తిదయాకమన్నారు ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయినప్పుడే నిజమైన నివాళ్లు అర్పించిన వాళ్లమౌతమని మద్దులు అన్నారు. అంతర్జాతీయ,జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులను అంచనా వేయడంలోనూ ఆయనకు ఎవ్వరు చాటి లేరన్నారు. ప్రజా ఉద్యమాలను నడపడంలోనూ, పాలకుల ఎత్తుగడలను అంచనా వేసి పార్టీని విస్తరింప జేసినా మహానాయకుడు నరసింహయ్య ని అయన సేవలను గుర్తు చేశారు. సిపిఎం నేత నరసింహయ్య కు నివాళ్లు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు, వి. ఏసురత్నం, ఎం నాగేశ్వరావు, ,టి. రామచంద్రుడు,సీనియర్ నాయకులు రామరాజు, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా.నరసింహ, వెంకట లింగం, మౌలాలి, జిల్లా కమిటీ సభ్యులు ఎం. ఆర్.నాయక్, పట్టణ కమిటీ సభ్యులు సుబ్బారావు, ప్రజానాట్యమండలి నాయకులు సుధాకర్, చిన్న బాలహుస్సేన్ తదితరులు ఉన్నారు

# 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బరిలో కొత్తగోల్ల మాధవి శ్రీనివాస్.

**అందోల్ జనవరి 18 ( రిపబ్లిక్ న్యూస్)**



అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఐదో వార్డ్ అభ్యర్థి బరిలో మంత్రి దామోదర్ ఆశీస్సులు తీసుకొని కొత్తగొల్ల మాధవి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ తరపున వస్తున్నానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఒక 15 సంవత్సరాల తర్వాత గ్రామ ఉప సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టారు ఇప్పుడు అవకాశం వచ్చింది కానీ నాకు ప్రజాసేవ చేయడానికి ఇష్టం లేకున్నా గ్రామ ప్రజలైనను ముందుండి మీరు మాకు అభివృద్ధి చేయడానికి మీరు రావాలి రావాలని నన్ను పదేపదే కోరుకొని వాళ్లు నన్ను బరిలోకి దింపుతున్నారు కాబట్టి నేను వారి ఆశీస్సుల ప్రకారమే ఈరోజు 15 సంవత్సరాల తర్వాత ప్రజాసేవకై వాళ్ళ ఆశీర్వాదంతో వాళ్ళ అండదండలతో వాళ్ళ అభివృద్ధికై వాళ్ళ ఇంటి పెద్ద కొడుకుని ప్రతి సమస్య పైన వాళ్లు నన్ను కోరి కోరి మీరు ఉంటే బాగుంటది అని చెప్పి నన్ను 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కొత్తగూడెం మాధవి శ్రీనివాస్ అన్నారు. మీ నమ్మకాన్ని ఎప్పుడు ఒమ్ము చేయకుండా మన వార్డ్ అభివృద్ధికై సేవ చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఇన్ఫెక్షియస్ డిసీజెస్‌పై 2 సంవత్సరాల పిడిఎఫ్ కోర్స్ త్వరలో ప్రారంభం

**హెల్త్ యూనివర్సిటీలో సంస్కరణలకు శ్రీకారం : వీసీ డా. పులాల చంద్రశేఖర్**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 18)**
ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇన్ఫెక్షియస్ డిసీజెస్ విభాగంలో రెండు సంవత్సరాల పోస్ట్ డాక్టోరియల్ ఫెలోషిప్ (పిడిఎఫ్) కోర్సును త్వరలో ప్రారంభించనున్నట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. పులాల చంద్రశేఖర్ తెలిపారు.

ఆదివారం కర్నూలు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో క్లినికల్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్ సొసైటీ (సిఐడిఎస్ఎ) ఏపీ చాప్టర్ మరియు కేఎంసీ జనరల్ మెడిసిన్ విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఇన్ఫెక్షియస్ డిసీజెస్ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

సమాజంలో యాంటీబయాటిక్స్ వినియోగం విచ్చలవిడిగా పెరుగుతోందని, ఇది ప్రజారోగ్యానికి తీవ్ర ప్రమాదమని హెచ్చరించారు. వైద్యుల సలహా లేకుండా యాంటీబయాటిక్స్ వాడకూడదని సూచించారు.

హెల్త్ యూనివర్సిటీ రీసెర్చ్ రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్న వీసీ, ఇందుకోసం ప్రత్యేకంగా రూ.50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. తొలిసారిగా యూనివర్సిటీ స్థాయిలో జనవరి 12న రీసెర్చ్




డే నిర్వహించామని వెల్లడించారు. వైద్యరంగంలో పరిశోధనలు పెరిగితే ఆధునిక చికిత్సా విధానాలు అందుబాటులోకి వస్తాయని, దాని వల్ల రోగులకు మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు. అలాగే పి 4 విధానం ద్వారా ఆయా మెడికల్ కాలేజీల నుంచి చదివిన ప్రముఖ వైద్యులతో అల్యూమిని సమావేశాలు నిర్వహించి, కాలేజీలుఆసుపత్రుల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

ప్రతి మెడికల్ కాలేజీకి ఆటల మైదానాల అభివృద్ధికి రూ.10 లక్షలు కేటాయిస్తున్నామని, అదేవిధంగా కాలేజీల అభివృద్ధికి కూడా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏడీఎంఈలు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ మరియు సూపరింటెండెంట్లు డా. చిట్టి నరసమ్మ, డా. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, వైద్యుల సలహా లేకుండా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల వాటికి రెసిస్టెన్స్ ఏర్పడి, మరింత శక్తివంతమైన మందులు వాడాల్సిన పరిస్థితి వస్తుందని ఇది హానికరమన్నారు.

ఈ సదస్సులో నూతన వైద్య ఆవిష్కరణలు, కీలక అంశాలపై వివిధ మెడికల్ కాలేజీల వైద్యులు ప్రజెంటేషన్లు చేశారు.

ఈ కార్యక్రమంలో క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా. ప్రకాష్, ఆర్గనైజింగ్ చైర్మన్ మరియు జనరల్ మెడిసిన్ హెచ్ఓడీ డా. శ్రీరాములు, (సిఐడిఎస్ఎ) ఏపీ చాప్టర్ అధ్యక్షుడు డా. కళ్యాణ్ చక్రవర్తి, సెక్రటరీ డా. వీరెన్ గంటా, ట్రెజరర్ డా. నీరెన్ రవెలా, ఏపీఎంసీ అబ్జర్వర్ డా. రాజేష్, అలాగే పలువురు ప్రముఖ వైద్యులు, ప్రొఫెసర్లు మరియు వివిధ వైద్య కళాశాలల జనరల్ మెడిసిన్ వైద్యులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ ఆశయాలే తెలుగుదేశం పార్టీ దిక్సూచి

**కర్నూలులో ఘనంగా నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమం**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 18)**
తెలుగుజాతి ముద్దుబిడ్డ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి కార్యక్రమాన్ని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడిశ క్రిష్ణమ్మ ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగరాజు యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఈ. ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి వై. నాగేశ్వరరావు యాదవ్, కర్నూలు నగర అధ్యక్షులు కొరకంచి రవికుమార్, అకెపోగు ప్రభాకర్, కె.వి. సుబ్బారెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మొదట జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ కూడా పుష్పాంజలి గటించారు. ఈ సందర్భంగా మీడియా, పత్రికా ప్రతినిధులతో మాట్లాడిన నాయకులు మాట్లాడుతూ, 1956 నుంచి 1982 వరకు కాంగ్రెస్ పాలన వల్ల రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోయి, ఆంధ్రుల ఆత్మగౌరవం ఢిల్లీలో అణగారిపోయిందని అన్నారు. ఆ పరిస్థితులకు వ్యతిరేకంగా "ఆంధ్రుల ఆత్మగౌరవం" అనే నినాదంతో ఎన్టీఆర్ రాజకీయ రంగప్రవేశం చేసి, 1982 మార్చి 29న హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలుగుదేశం పార్టీని ప్రకటించారని గుర్తు చేశారు. పార్టీ ఆవిర్భావం అనంతరం రాష్ట్రం అంతటా పర్యటించి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. 1983 జనవరి 9న జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించి, కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి, ఆంధ్రప్రదేశ్ తొలి కాంగ్రెస్ తర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ బాధ్యతలు చేపట్టారని, ఇది గిన్నీస్ రికార్డుల్లో




చోటు దక్కించుకున్న చారిత్రక ఘట్టమని అన్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల సంక్షేమమే లక్ష్యంగా "తూడు, గూడు, గుడ్డ" నినాదంతో రూ.2 కిలో బియ్యం, సబ్సిడీపై జనతా వస్త్రాలు, పక్కా గృహాల నిర్మాణం వంటి పథకాలు అమలు చేసి పేదల హృదయాల్లో దేవుడిగా నిలిచారని కొనియాడారు. అవినీతికి ఆలవాలమైన పట్వారీ వ్యవస్థను రద్దు చేసి, మండల వ్యవస్థను ప్రవేశపెట్టి పాలనను ప్రజలకు చేరువ చేశారని, పట్టాదారు పాస్‌బుక్కులు అందించి రైతులకు మేలు చేశారని తెలిపారు. అలాగే బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసిన మహానేత ఎన్టీఆర్ అని, మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన దూరదృష్టి గల నాయకుడు ఆయనేనని పేర్కొన్నారు. 1984లో ఓఅప్రజాస్వామికంగా పదవీచ్యుతులైనప్పటికీ, ప్రజల మద్దతుతో నెల రోజుల్లోనే తిరిగి అధికారంలోకి వచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణకు నిదర్శనంగా నిలిచారని అన్నారు. అదే సంవత్సరం లోక్‌సభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో 37 స్థానాలు గెలిచి కేంద్రంలో ప్రతిపక్షానికి కీలక శక్తిగా తెలుగుదేశం పార్టీని నిలబెట్టారని తెలిపారు. అనంతరం కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా నేషనల్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.

ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ పార్టీ భాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లలా భావించి పాలన సాగిస్తున్నారని నాయకులు అన్నారు.

ఈ కార్యక్రమంలో కె. లక్ష్మీనారాయణ, సంజీవలక్ష్మి, కె. నాగేంద్ర, డి. జేమ్స్, విజయ్‌కుమార్, పి. రవికుమార్, సోమిశెట్టి నవీన్, స్వామిరెడ్డి, అబ్బాస్, కె. పరమేష్, పద్మలతారెడ్డి, రాజశేఖరరెడ్డి, పాలీరాజ్, సత్రం రామకృష్ణుడు, హనుమంతరావు చౌదరి, జె. తిరుపాల్బాబు, మల్లెల పుల్లారెడ్డి, రాంబాబు, గణేష్, ఆదిత్యారెడ్డి, అక్షయకుమారి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్దపాడు నందు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేసిన కాటసాని దంపతులు.







**కల్లూరు ప్రతినిధి, జనవరి 18, (రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం రోజుకల్లూరు అర్బన్ : 36వార్డు నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పెద్దపాడులో శ్రీ దామోదర సంజీవయ్య బాలికల ఉన్నత పాఠశాల నందు. శ్రీమతి సిద్ధారెడ్డి సుశీలమ్మ , సిద్ధారెడ్డి లోకరామిరెడ్డి గార్ల జ్ఞాపకార్థంగా డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక మరియు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపాడు ప్రీమియర్(గ్రూా) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమామహేశ్వరమ్మ హాజరై, క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దివంగత నేత ఎన్.టి.ఆర్ కి నివాళి అర్పించిన కర్నూల్ ఎంపీ



**కర్నూల్ ప్రతినిధి, జనవరి 18, (రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం రోజునతెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత నేత ఎన్.టి రామారావు ఆశయాలను కొనసాగిస్తూ సీ.ఎం చంద్రబాబు రాష్ట్రంలో పాలనలో సాగిస్తున్నారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు..ఎన్.టి.ఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీ తన కార్యాలయంలో పూలమాల వేసి నివాళి అర్పించారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నాయకుడు ఎన్.టి రామారావు అని కొనియాడారు. నిజాయితీగా, నిష్పక్షపాతంగా పాలన సాగించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని తెలిపారు...ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యుడు దేవ శంకర్, బి.ఎస్.ఎన్.ఎల్ టి.ఏ.సీ మెంబెర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరునికి ఆదివారం అమావాస్య కావడంతో విశేష పూజలు,

**మహా రుద్రాభిషేకం మరియు అఖండ దీపారాధన,**



**పాణ్యం. ప్రతినిధి జనవరి 18.ప్రజా రిపబ్లిక్ న్యూస్**పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మ ముహూర్తంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి గుడిలో అఖండ దీపారాధన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్వ సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది నాగరాజు, నాయక్ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

# స్వర్గధామం స్మశాన వాటికలో మొక్కలు నాటే కార్యక్రమం.

**500 పూల మొక్కలు నాటిన నిర్వాహకులు**

**6 వేల మొక్కలతో నందన వనంలా మారుతున్న స్వర్గధామం: నిర్వాహకులు డాక్టర్ మధుసూదన రావు**



**నంద్యాల బ్యూరో, జనవరి 18,(రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాలలో స్థానిక పివి నగర్ సమీపంలో ఉన్న స్వర్గ ధామం స్మశానవాటికలో ఆదివారం నంద్యాల నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ సహకారంతో పూల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ ఈరోజు 500 పూల మొక్కలు



నాటుతున్నామని దీనితో మొత్తం 6 వేల పూల మొక్కలతో స్వర్గధామం స్మశాన వాటికను నందనవనంలా మారుస్తున్నామని అన్నారు. నంద్యాల చుట్టుపక్కల 15 కిలోమీటర్ల వరకు స్వర్గధామం సేవలు అందిస్తున్నామని, వైకుంఠ రథాలు, ఫ్రీజర్ బాక్సులు, స్మశాన వాటికలో అంత్యక్రియల కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశామని అన్నారు. పి.వి.నగర్ వాసులకు మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా శుద్ధమైన తాగునీటిని అందిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేత రెండుసార్లు స్వచ్ఛభారత్ అవార్డులు స్వర్గధామం స్మశాన వాటిక కు రావడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ సమితి నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు, గెలివి రామకృష్ణ, శేషబాబు, కశెట్టి కృష్ణమూర్తి, రావినూతల దుర్గాప్రసాద్, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ దిలీప్, దేవరశెట్టి శ్రీనివాసులు,వసుంధరా దేవి తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com